ప్రజాశక్తి
గురువారం 19 సెప్టెంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

వైసిపికి బాలినేని గుడ్‌బై..

- ఆయన రాజకీయ జీవితంలోనే సంచలన నిర్ణయం
- లిక్కర్, ఇసుక పాలసీ విషయంలోనూ జగన్ విభేదించానన్న మాజీ మంత్రి..
- నేడు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌తో భేటీ

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

అనుకున్నదే జరిగింది. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైసిపికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డికి మంగళవారం నాడు పంపించారు. వైఎస్ బంధువైన బాలినేని రాజకీయ జీవితంలో ఇదొక సంచలన నిర్ణయంగానే భావిస్తున్నారు. అటు వైసిపికి భారీ షాక్‌గానే భావిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న ఆయన విజయవాడకు వస్తున్నారు. బుధవారం నాడు జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌తో భేటీ కానున్నారు. జనసేనలో చేరేందుకు దాదాపుగా రంగం సిద్ధం చేసుకున్నారు. ముందుగా అన్నీ ఆయనతో చర్చించాకే రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. బుధవారం నాడు పవన్‌తో జరిగే భేటీ కీలకం కానుంది. వైసిపికి ఇదొక

▶ 3లో

ఇటు ఎండుముఖం పట్టి.. అటు ఉరకెత్తి..

ఎండుతున్న వరి పొలాలు

వరద నీటితో ఉరకెత్తిన మినప పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

- జిల్లాలో ఒక వైపు నీరు ఎక్కువై.. పంటలు ఉరకెత్తి రైతులకు నష్టం
- మరో వైపు సాగునీరందక ఎండిపోతున్న మాగాణి భూములు
- వరి పైరును కాపాడుకునేందుకు ఆయిల్ ఇంజన్లను ఆశ్రయిస్తున్న రైతులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని రైతులు విచిత్ర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. జిల్లాలో ఎగువభాగంలో ఉన్న వేమూరు, రేపల్లే ప్రాంత రైతుల పంట పొలాలు భారీవర్షాలు, వరదల కారణంగా ఉరకెత్తి పంటలు ఎండుముఖం పట్టగా దిగువనున్న బాపట్ల, పర్చూరు ప్రాంత రైతుల పంట పొలాలకు సాగునీరందక పంటలు ఎండిపోతున్న దుస్థితి ఈ నెలలోనే తలెత్తింది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో సక్రమంగా వర్షాలు పడక మాగాణి రైతులు పంటల సాగుకు సందేహించారు. పొలాల్లో బోర్లు ఉన్న రైతులు వరి సాగుకు సన్నద్ధమయ్యారు. ముందుగా వెదపద్ధతిలో వరిసాగు చేశారు. తరువాత వర్షాలు విస్తారంగా పడటం.. రిజర్వాయరన్నీ నిండడంతో కృష్ణా, పశ్చిమ డెల్టాలోని పంట పొలాలకు కొమ్మమూరు కాలువ ద్వారా నీటి విడుదల జరిగింది. ఈ నెల మొదటి వారంలో సంభవించిన భారీవర్షాలు, వరదల కారణంగా

▶ 3లో

అప్పుల బాధ తాళలేక..

గడ్డి మందు తాగి రైతు ఆత్మహత్య

రైతు మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ చౌడయ్య

ప్రజాశక్తి-పుల్లలచెరువు

అప్పులబాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఆర్ ఉమ్మడివరంలో బుధవారం చోటుచేసుకుంది. బంధువుల కథనం ప్రకారం.. ఆర్.ఉమ్మడివరం గ్రామానికి చెందిన కుందూరి వెంకటరెడ్డి (50) దంపతులు బుధవారం పొలానికి వెళ్లారు. ముందుగా పొలం నుండి భార్య ఇంటికి వచ్చింది. కానీ వెంకటరెడ్డి ఎంతసేపటికీ ఇంటికి రాకపోయేసరికి భార్య, బంధువులు పొలానికి వెళ్లగా.. అక్కడ వెంకటరెడ్డి పడిపోయి ఉన్నాడు. వెంటనే ఆయనను మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటలోని వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో వెంకటరెడ్డి మతి చెందాడు. అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు కేసు నమోదు చేశామని పుల్లలచెరువు ఇన్‌ఛార్జి ఎస్సై పి.చౌడయ్య తెలిపారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట మురళి

'22-ఎ' నుంచి తొలగించిన భూముల వివరాలపై

నివేదికలు సిద్ధం చేయాలి..

కలెక్టర్ వెంకట మురళి

▶ 3లో

జిల్లాలో ఇంటింటి ఓటర్ల పరిశీలన

- అక్టోబర్ 29 నాటికి సమగ్ర ముసాయిదా ఓటర్ల జాబితా
- జనవరి 6న తుది జాబితా ప్రచురణ
- అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఫొటో ఓటర్ల జాబితాల ఇంటింటి పరిశీలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఫొటో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2025 కార్యక్రమంపై కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏఆర్‌ఒలతో సమావేశం నిర్వహించారు. వారికి జిల్లాలో నిర్వహిస్తున్న ఫొటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షేప్తి సవరణ కార్యక్రమం షెడ్యూల్‌ను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఫొటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంపై ముందుగా బిఎల్‌ఓలకు తగిన అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. ఇంటింటి పరిశీలనలో మరణించిన ఓటర్ పేరు జాబితా నుండి తొలగించడానికి, షిఫ్ట్ అయితే సవరించడానికి, 18 సంవత్సరాలు దాటిన వారిని కొత్త ఓటర్ గా ఫారం-6 ద్వారా నమోదు చేయడానికి, జాబితాలలో సరిగా ఫొటోలు కనిపించకపోయినా, తప్పులు ఉన్నా.. నిబంధనల మేరకు సవరణ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 29 నాటికి పూర్తి చేసి సమగ్ర ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటిస్తామన్నారు. ఈ జాబితాలపై క్లెయిమ్స్, అభ్యంతరాలు నవంబర్ 28 వరకు స్వీకరిస్తామన్నారు. జిల్లాలో నవంబర్ 9, 10, 23, 24 తేదీలు శని, ఆదివారాలలో జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో బిఎల్‌ఓలు అందుబాటులో ఉండి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. డిసెంబర్ 24 నాటికి క్లెయిమ్‌లు, అభ్యంతరాలు పరిష్కరించడం, 2025 జనవరి 6 నాటికి తుది ఫొటో ఓటర్ల జాబితాలు ప్రచురిస్తామన్నారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, డిఆర్‌ఓ ఆర్.శ్రీలత, ఎఆర్‌ఓలు జివి సుబ్బారెడ్డి, జాన్ ఇర్విన్, కుమార్, లోకేశ్వరరావు, నాగజ్యోతి, సత్యనారాయణ, వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించి వై.ఎస్.ఆర్ సి.పి ప్రతినిధి డి.క్రాంతికుమార్, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి మొగల్ కాలేషా బేగ్, స్వరూప్, బి.జె.పి ప్రతినిధి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి రసూల్, సిపిఎం ప్రతినిధి బి.రఘురాం, తహశీల్దార్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

- జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ
- ఉత్సాహంగా స్థాయీ సంఘాల సమావేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని ప్రధాన సమస్యలను పరిష్కరించి అభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పిలుపునిచ్చారు. స్థానిక జడ్పీ ఛైర్‌పర్సన్ ఛాంబర్‌లో జడ్పీ స్థాయీ సంఘాల సమావేశం బుధారం జరిగింది. ఈ సమావేశాలకు ఆయా సంఘాలకు సంబంధించిన జడ్పీటిసిలు, అధికారులు హాజరయ్యారు. 3వ స్థాయి సంఘం వ్యవసాయం స్థాయి సంఘానికి జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ యన్నాబత్తిన అరుణ, 5వ స్థాయీ సంఘానికి మారెడ్డి అరుణ అధ్యక్షత వహించారు. సభ్యులకు పంపిన ఏజెండా ప్రకారం 2వ స్థాయీ సంఘమైన గ్రామీణాభివృద్ధి శాఖపై సమీక్షించటానికి 3 జిల్లాలకు చెందిన అధికారులు హాజరయ్యారు. జడ్పీటిసి సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారు. 3, 4 స్థాయీ సంఘాలైన వ్యవసాయం, విద్య, వైద్య, ఆరోగ్య శాఖ సమీక్షలో అధికారులు పాల్గొన్నారు. 5, 6 స్థాయి సంఘమైన స్త్రీ, శిశు సంక్షేమం, సాంఘిక సంక్షేమ శాఖల సమీక్షలో

▶ 3లో

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
DISPUTE NO. 54 of 2021

Between:
M/s. Kapil Chits (Kosta) Pvt.Ltd.,
...Disputant.
Vs
Mrs. Para Padmavathi, And Others
Opponents
Notice to Opponents 1 To 6
1).Mrs. Para Padmavathi W/o. Janardana Rao, Aged About 46 Years Que: Business, R/o, D.no.2-42,, Near Bank Bazar Gudluru, Gudluru, Prakasam Dt.
2).Mr.Para Sreenivasulu S/o Venkaiah, Aged About 48 Years Occ: SGT, R/o D.no.2-60, Kandukuru Road, Gudluru, Prakasam Dt.
3). Jonnalagadda Venkatadri Naidu S/o. Bheemaiah, Aged About 42 Years, Oco: SGT, R/o.D.No.1-2178, Bank Center Gudluru, Prakasam Dt..
4). Ravella Sudhakar Rao 5/o.Venkateswarlu, Aged About Years, Occ:SGT,R/o.D.No.2-29A Palukuru, Palukuru, Prakasam Dt.. 46
5). Gorrepati Madhu Sudhanarao S/o. Subbaiah, Aged About 45 Years, Oco: SGT, R/o, D.No.2-50/7b,panchayati Office Street, Gudluru Mandalam, Gudluru, Prakasam Dt.
6). Para Janardhana Rao 5/o. Venkaiah, Aged About 54 Years, Occ: Business, R/o, D.No.2-42, Near Bank Bazar Gudluru, Prakasam Dt.

పై నెంబరున Disputant మీ మీద చిట్ బాకీ మొత్తము రాబట్టుకొనుటకు పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్ మీకు డి.సి.పి No **54 /2021** నోటిసు నిమిత్తము తేది **01-10-2024** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **11:00.** గం. లకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్లో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది, లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడమైనది.
(By order of the Honourable Deputy Registrar)

వాయిదా తేది : **01-10-2024** Advocate Nellore.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
DISPUTE NO. 55 of 2021

Between:
M/s. Kapil Chits (Kosta) Pvt.Ltd.,
...Disputant.
Vs
Mr.Shaik.Ahammed, And Others
...Opponents
Notice to Opponents 1 To 5
1) Mr.Shaik. Ahammed S/o. Khasim Saheb, Aged about 57 Years, Oco: Sub-Treasury Officer, Sub-treasury Office, Kanigiri (Md), Prakasam D.t, D.no:11-2-99-3, Santhosh Nagar. Kandukuru [Town & Md), Prakasam Dist.
2) Mr.Shaik Rafiq Ahamad S/o. Abdul Razak, Aged about 58 Years, Occ: Superintendent. Mandala Praja Parishad Office, Veligandla, Prakasam Dt, D.No:11-2-19-4, Santhosh Nagar, Kandukuru (Md), Prakasam Dist.
3) Mr.Shaik Hazarath Ali S/o. Moulali Saheb, Aged about 44 Years, Occ:Sr Asst. MPP Office.pamuru Prakasam Dist, D.No:11- 96, Big Maside Street, Kanigiri (Vi & Md), Prakasam Dist.
4) Mrs. Daggumati Ramadevi W/o. Kotalah, Aged about 46 Years, Occ:MPHA(F), PHC Machavaram, D. No:2-87, Kundi Kandukuru (Po & Vi), Kandukuru (Md) Prakasam Dist.
5)Mr.Gattupalli. Venkata Subba Ravindranadtha Sarma S/o. Hanumantha Rao, Aged about 50 Years, Ooc: Record Asst, Z.P.H School, Veerabhadra Puram, Pamuru (Md), C/o: Subhani (R.T.D) Dhuthaluri Kanigiri (Md), Prakasam Dist. Vari Prakasam Dist, street, Kothapeta,

పై నెంబరున Disputant మీ మీద చిట్ బాకీ మొత్తము రాబట్టుకొనుటకు పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్ మీకు డి.సి.పి No **55 /2021** నోటిసు నిమిత్తము తేది **01-10-2024** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **11:00.** గం. లకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్లో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది, లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడమైనది.
(By order of the Honourable Deputy Registrar)

వాయిదా తేది : **01-10-2024** Advocate Nellore.

పిసిపల్లి ఎస్ఐగా కోటయ్య

పిసిపల్లి : పిసిపల్లి ఎస్ఐగా జి. కోటయ్య బుధవారం విధుల్లో చేరాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No :10/2020
ఇన్
OS No: 642/2014

Between
సయింపు వసంత .... DHR
వర్సెస్
ముల్లూరి ధనలక్ష్మిమరియు వగైరా ...JDRs

To
రావి వెంకట సుబ్బారావు,తండ్రి శ్రీరాములు,
R/o ముక్తినూతలపాడు గ్రామం ,ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల కేసులో మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపించినను ఉద్దేశ్య పూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. ఈ కేసు తిరిగి వాయిదా తే:20-09-2024 దికి వేసినారు కావున తేదీ: 20-09-2024న మీరు ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు గాని మీ వకీలు ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలసినది. లేని యెడల కేసు మీపరోక్షంగా తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
పైనీడి సుబ్బారావు,
కర్నాటి వెంకటేశ్వరమ్మ
అడ్వకేట్స్, ఒంగోలు
సెల్ : **9618492955, 7396426680,**

మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 268/2018

మిడసల కోటమ్మ మరియు వగైరా .... వాదులు
వర్సెస్
మిడసల సుధాకరరావు మరియు వగైరాలు...వాదులు

To
D6)మిడసల సంపతి,తండ్రి లేట్ నాగేశ్వరరావు
D7)మిడసల నరేష్, తండ్రి లేట్ నాగేశ్వరరావు
D8) మిడసల సురేష్, తండ్రి లేట్ నాగేశ్వరావు,
పై D6,D7,D8, ల అందరి నివాసము:
అనంతవరం గ్రామం, టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల కేసులో మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపించిననూ ఉద్దేశ్య పూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయు చున్నారు ఈ కేసు తిరిగి 20-09-2024 కి వాయిదా వేసినారు కావున తేది 20-09-2024 న మీరు ఉదయం గం.10.30 నిమిషాలకు పై తెలిపిన కోర్టు లో స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయవలసినది లేని యెడల మీపరోక్షముగా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడ మైనది

ఇట్లు
పైనీడి సుబ్బారావు
కర్నాటి వెంకటేశ్వరమ్మ
అడ్వకేట్స్, ఒంగోలు
సెల్ నెంబర్స్ : **9618492955, 7396426680**

దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా బాపట్ల మండలం పడమర బాపట్ల శివారు వైయస్ నగర్ వాస్తవ్యులు ఆసోది భీమారెడ్డి తండ్రి వెంకటేశ్వర రెడ్డి అను నాకు తేదీ 23-11-2009న సంక్రమించిన నెంబరు 4708/2009 దస్తావేజులు పోయినవి.03-09-2024న జిరాక్స్ నిమిత్తం వైయస్ నగర్ నుండి జిరాక్స్ సెంటర్ కు బైక్ పై వెళుతుండగా దారిలో పోయినవి. దస్తావేజులు దొరికిన వారు ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు.

ఇట్లు
ఆసోది భీమారెడ్డి,
వైయస్ నగర్, పడమర బాపట్ల,
బాపట్ల మండలం, బాపట్ల జిల్లా..
సెల్ నెంబర్ : **7396643892.**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A No : 283/2022
IN
O.S.No : 173/2022

ఎర్రమూరి జాష్ణవి మరియు ఇంకొకరు
..పిటిషనర్లు / వాదులు
వర్సస్
ఎర్రమూరి బాలమ్మ మరియు వగైరాలు
..రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To
ప్రతివాదులందరి చిరునామా
R2) ఎర్రమూరివెంకట లక్ష్మి
భర్త మొర్రి పెద్ద ఆవులయ్య,
హిందూ, వయస్సు 50సంవత్సరాలు, గృహిణి,
హౌస్ నెం 4-95, కందులాపురం గ్రామం,
కంభం మండలం, ప్రకాశం జిల్లా
R3)బొర్రా రమణమ్మ భర్త రామాంజనేయులు,
హిందూ, వయస్సు 48 సంవత్సరాలు,
గృహిణి,హౌస్ నెం 2-45, రెడ్డిచెర్ల,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.
R6)ఎర్రమూరి హైమావతి
తండ్రి లేట్ నడిపి ఎర్రన్న
అలియాస్ ఎర్రన్న, హిందూ,
వయస్సు 38 సంవత్సరాలు,
హౌస్ నెం 6-13-42, యాదవ స్ట్రీట్,
గిద్దలూరు గ్రామం మరియు మండలం,
ప్రకాశం జిల్లా.
R7)ఎర్రమూరి శ్రీనివాసులు
తండ్రి లేట్ నడిపి ఎర్రన్న
అలియాస్ ఎర్రన్న, హిందూ,
వయస్సు 34 సంవత్సరాలు,
హౌస్ నెం 6-13-42, యాదవ స్ట్రీట్,
గిద్దలూరు గ్రామం మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్లో పిటిషనర్స్ / వాదులు మీ నుండి పిటిషన్ పరిహారం రాగోరి పై పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్లో మీరు పై కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 26-09-2024న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : **18-09-2023** ఇట్లు
మోడీ పిచ్చయ్య యాదవ్,
పిటిషనర్స్ పరం అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

నేడు గ్రామసభలు

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

మండలంలోని ఆనికాలపల్లి, అంబవరం, అయ్యలూరివారిపల్లి చెర్లోపల్లి, పెదరాజు పాలెం గ్రామాలలో గురువారం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎపిఒ వాఖ్యవతి, సామాజిక తనిఖీ బందం స్టేట్ రిసోర్స్ పర్సన్ వెంకటేశ్వరరావు తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆయా గ్రామాల పరిధిలో ఉపాధి హామీ చట్టం ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహించినట్లు చెప్పారు. సామాజిక తనిఖీలో తనిఖీ బృదాలు గుర్తించిన అంశాలపై గ్రామ సభల్లో చర్చించనున్నట్లు వారు చెప్పారు. ఆయా గ్రామాలలోని కూలీలు, రైతులు, ప్రజలు గ్రామ సభల్లో పాల్గొనాలని ఎపిఒ వాఖ్యవతి, వెంకటేశ్వరరావు కోరారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

F.D.P No : 16/2023
IN
O.S.No : 140/2016

గొర్ల అల్లూరయ్య .. పిటిషనర్ / వాది
వర్సస్
గొర్ల అచ్చమ్మ మరియు వగైరాలు
.. రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To
రెస్పాండెంట్స్ / ప్రతివాదులందరి చిరునామా
1.గొర్ల అచ్చమ్మ భర్త పోలయ్య,
వయస్సు 65 సంవత్సరాలు,
హిందూ, వ్యవసాయం
2.గొర్ల పోలయ్య తండ్రి పోలయ్య,
వయస్సు 32 సంవత్సరాలు,
హిందూ, వ్యవసాయం
3.గొర్ల రమణయ్య తండ్రి పోలయ్య,
వయస్సు 30 సంవత్సరాలు,
హిందూ, వ్యవసాయం
పై రెస్పాండెంట్స్ / ప్రతివాదులందరి చిరునామా
హౌస్ నెం 5-27 నుండి 30,
కొంగలవీడు గ్రామం, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్ లో పిటిషన్ పరిహారం కోరుచూ పిటిషనర్ పిటిషన్ దాఖలు చేసినందున, పై పిటిషన్లో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 20-09-2024 వ తేదీ యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10.30 నిమిషాలకి మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణ లుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం: గిద్దలూరు
తేదీ: 18-09-2024 ఇట్లు
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్,
శ్రీ బి.డి గిరి.
పిటిషనర్ / వాది తరపు అడ్వకేట్స్,
గిద్దలూరు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

యాదాల శ్రీనివాసరావు తండ్రి సోమయ్య, వయస్సు 42 సం.లు, కరవది గ్రామం, ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా అను నేను తెలియ జేయునది ఏమనగా ! మాతల్లి గారైన యాదాల రాగమ్మ గారి పేరుతో రిజిష్టరు కాబడిన ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ . వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన డాక్యు మెంటు నెం. 6381/2009 గల ఒరిజినల్ దస్తావేజు ను నేను తేది.17-09-2024న నేను నా వ్యక్తిగత పనుల నిమిత్తం కరవది గ్రామం నుండి కొత్తపట్నం బస్టాండ్ వచ్చి నా పని చూసుకొని తిరిగి రైల్వే స్టేషన్ కు ఆటోలో వెళుతుండగా మార్గమధ్యంలో సదరు ఒరిజినల్ డాక్యుమెంటు ఎక్కడో జారి పడిపోయినది. నా డాక్యుమెంటు పోయిన విషయం గమనించి నేను చుట్టు ప్రక్కల అంతా వెతికినను దొరకలేదు, దొరికిన వారు ఈ క్రింది చిరునామా గాని సెల్ నెంబర్కు తెలియపరచవలసినదిగా కోరుచున్నాను

ఇట్లు
యదాల శ్రీనివాసరావు
తండ్రి సోమయ్య, కరవది గ్రామం
ఒంగోలు మండలం
సెల్ : **9573780923**

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
DISPUTE NO. 54 of 2021

Between:
M/s. Kapil Chits (Kosta) Pvt.Ltd.,
...Disputant.
Vs
Mrs. Para Padmavathi, And Others
Opponents
Notice to Opponents 1 To 6
1).Mrs. Para Padmavathi W/o. Janardana Rao, Aged About 46 Years Que: Business, R/o, D.no.2-42,, Near Bank Bazar Gudluru, Gudluru, Prakasam Dt.
2).Mr.Para Sreenivasulu S/o Venkaiah, Aged About 48 Years Occ: SGT, R/o D.no.2-60, Kandukuru Road, Gudluru, Prakasam Dt.
3). Jonnalagadda Venkatadri Naidu S/o. Bheemaiah, Aged About 42 Years, Oco: SGT, R/o.D.No.1-2178, Bank Center Gudluru, Prakasam Dt..
4). Ravella Sudhakar Rao 5/o.Venkateswarlu, Aged About Years, Occ:SGT,R/o.D.No.2-29A Palukuru, Palukuru, Prakasam Dt.. 46
5). Gorrepati Madhu Sudhanarao S/o. Subbaiah, Aged About 45 Years, Oco: SGT, R/o, D.No.2-50/7b,panchayati Office Street, Gudluru Mandalam, Gudluru, Prakasam Dt.
6). Para Janardhana Rao 5/o. Venkaiah, Aged About 54 Years, Occ: Business, R/o, D.No.2-42, Near Bank Bazar Gudluru, Prakasam Dt.

పై నెంబరున Disputant మీ మీద చిట్ బాకీ మొత్తము రాబట్టుకొనుటకు పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్ మీకు డి.సి.పి No **54 /2021** నోటిసు నిమిత్తము తేది **01-10-2024** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **11:00.** గం. లకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్లో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది, లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడమైనది.
(By order of the Honourable Deputy Registrar)

వాయిదా తేది : **01-10-2024** Advocate Nellore.

బహిరంగ వేలం ప్రకటన
గ్రామపంచాయతీ పాకల - సింగరాయకొండ మండలం

ఆర్.ఓ.సి.నెం:16/2024. **తేది:16-09-2024**

ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకల గ్రామపంచాయతీ నందు గల కొత్త చెరువు సర్వే నంబర్ 284-329 గట్టుమీద మరియు చెరువు నందు గల నల్ల తుమ్మ చెట్లకు తేదీ 23/09/2024 సోమవారం నాడు ఉదయం 11:00 గంటలకు పాకల గ్రామపంచాయతీ నందు గ్రామపంచాయతీ వారిచే బహిరంగ వేలం పాట నిర్వహించబడును ఆసక్తి గలవారు కింది తెలిపిన ధారావత్తు సొమ్మును చెల్లించవలెను మిగిలిన వివరములు ఆఫీస్ పని వేళల యందు అడిగి తెలుసుకున వచ్చును.

క్రమ	వేలం వివరములు	ధారావత్తు చెల్లించవలసిన ధారావత్తు సొమ్ము
1.	పాకల కొత్తచెరువు నందలి నల్ల తుమ్మ చెట్టు వేలం	50,000/-

ఇట్లు
సం/- **SK M.**సుభాని
పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ పాకల
సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా
సెల్ : **8309788519**

టెండర్ ప్రకటన

ప్రకాశం జిల్లా.నాగులుప్పలపాడు మండలం నాగులుప్పలపాడు (ఓబన్నపాలెం) గ్రామములో యున్న శ్రీ నరసింహమూర్తి చెరువునకు సంబంధించి ఈ క్రింద తెలిపిన పనులకు గాను 5వ తరగతి రిజిస్టర్డ్ సివిల్ కాంట్రాక్టర్ల నుండి సీల్డు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనులకు గాను తేది: 19-09-2024 ఉదయము :10.00 గంటల నుండి తేది: 01-10-2024 సాయంత్రము 5.00 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడును. టెండర్ షెడ్యూలు తేది: 02-10-2024 ఉదయము 10.00 గంటల నుండి తేది: 02-10 - 2024 సాయంత్రము 5.00 గంటల వరకు ఇవ్వబడును. టెండర్ దరఖాస్తుతో పాటు టెండర్ ధరావత్తును డిమాండ్ డ్రాఫ్ట్ తో గాని, నగదు చెల్లించిన రశీదు గాని జతపరచవలెను. సీల్డు కవర్లు తేది: 03-10-2024 ఉదయము 10.00 గంటల వరకు పై సంస్థ కార్యాలయము నందు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 4.00 గంటలకు శ్రీయుత జిల్లా దేవదాయశాఖ అధికారి, దేవదాయ ధర్మదాయ శాఖ, ఒంగోలు వారి కార్యాలయము నందు వారిచేగాని వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని పేరు	అంచనా విలువ	టెండర్ ధరావత్తు	టెండర్ షెడ్యూల్ ఖరీదు	పనిపూర్తి చేయు కాలము
1	దక్షిణం వైపు ఇన్ లెట్ వాల్ నిర్మాణం	రూ.4.20.000/-	రూ.4.200/-	రూ.1000/-	4 నెలలు

గమనిక: ఏ కారణము చేతనైనా కారణము తెలుపకుండా టెండర్లు తిరస్కరించు అధికారము కార్యనిర్వహణాధికారి వారికి కలదు.

ఇట్లు
కార్యనిర్వహణాధికారి
ఫోన్ నెం: **9490177991**

ఇసుక సరఫరాలో ప్రభుత్వం విఫలం

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్

తహశీల్దార్ కార్యాలయాల వద్ద కార్మికుల నిరసన

ప్రజాశక్తి-పొదిలి

ఇసుక సరఫరాలో ప్రభుత్వం వైఫల్యంతో భవన నిర్మాణ కార్మికుల ఉపాధికి ఎసరు వచ్చిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం.రమేష్ అన్నారు. బుధవారం ఇసుక సరఫరాపై ఆంక్షలు ఎత్తివేయాలని పొదిలి తహశీల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నాలో రమేష్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ఇసుక పాలసీని సమీక్షించి ఉచితంగా సరఫరా చేస్తామని వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం నేడు ఇసుకపై పలు ఆంక్షలు విధించిందన్నారు. సరిపడినంత ఇసుక లేకపోవడంతో నిర్మాణ రంగంపై ఆధారపడిన 53 రకాల పనులు చేసే లక్షలాది కార్మికుల కుటుంబాలు వీధి పాలైనట్లు తెలిపారు. ప్రభుత్వం తక్షణం ఇసుకను సరఫరా చేయాలని, నియోజకవర్గ కేంద్రాల్లో స్టాక్ పాయింట్స్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు మెమో 1214ని రద్దుచేసి భవన నిర్మాణ సంక్షేమ బోర్డు కార్యకలాపాలను పునరుద్ధరించాలని అన్నారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ

పొదిలిలో ధర్నా చేస్తున్న కార్మికులు

గిద్దలూరులో వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

నాగులుప్పలపాడులో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు యస్.కె.మస్తాన్ వలి, ఎ.పాపారావు, యస్.వెంకట నరసయ్య, ఆర్.తిరుపతయ్య, బి.సుబ్బయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం నాగులుప్పలపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం జరిగిన పోరాట ఫలితంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పటి నుండి కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి కార్మికులకు ప్రమాద బీమా, కుమార్తె వివాహాలకు, భార్య ప్రసవానికి నిధులు కేటాయించడంతో పాటు పిల్లల స్కాలర్‌షిప్ లాంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. అనంతరం తహశీల్దార్ కె.ప్రవీణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.రామారావు, జి.బసవ పున్నయ్య, గుంజి అంకమ్మ, యు.నాగేశ్వరరావు, జె.భాస్కరరావు, ఎం.ఏసురత్నం, కె.భాస్కరరావు, జి.శ్రీను పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: గిద్దలూరు మండలంలోని భవన నిర్మాణ కార్మికులు ఇసుక కొరత తీర్చాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దారు ఆంజనేయ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇసుక పాలసీని సమీక్షించి ఉచితంగా సరఫరా చేస్తామని హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు టి.సురేష్, ఎం.భాస్కర్, టి.నారాయణ, జి.చెన్నకేశవ, ఎస్కే కాసిం, ఎస్కే లతీఫ్, సిఐటియు నాయకులు బి.నర్సింలు, డి.శ్రీనివాసులు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

రాచర్ల: ఇసుక కొరత తీర్చాలని డిమాండ్ చేస్తూ రాచర్ల మండలంలోని భవన నిర్మాణం కార్మికులు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాచర్ల సిఐటియు మండల కార్యదర్శి డి.థామస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పాపయ్య, కాశయ్య, మైకెల్, కార్మికులు పాల్గొన్నారు.

వైసిపికి బాలినేని గుడ్‌బై..

(మొదటిపేజీ తరువాయి)

పెద్ద షాక్‌గానే భావించక తప్పదు. వైసిపి జిల్లా నాయకులు కూడా బాలినేని నిర్ణయంపై ఉత్కంఠ చర్చల్లో ఉన్నారు. భవిష్యత్‌పై తర్జన భర్జన పడుతున్నారు. ఒంగోలు నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలినేని రెండు సార్లు మంత్రిగా చేశారు. గతంలో వైఎస్ మంత్రి వర్గంలో ఆయన గనులశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. వైఎస్.మరణం తర్వాత ఆయన మంత్రి పదవిని వదులుకొని జగన్‌కు అండగా ఉన్నారు. వైసిపి ఆవిర్భావంలోనూ కీలకపాత్ర పోషించారు. 2019లో అధికారంలోకి వచ్చాక విద్యుత్ శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రెండున్నరేళ్ల తర్వాత మార్పుల్లో భాగంగా బాలినేనిని పదవి నుంచి జగన్ తప్పించారు. దీంతో ఆయన తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఇటీవల ఎన్నికల్లో ఓటమి తర్వాత హైదరాబాదులోనే ఉన్నారు. పార్టీకి దూరంగానూ జగన్‌పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తనను ఆర్థికంగానూ, రాజకీయంగానూ దెబ్బతీశారని తన సన్నిహితుల ఎదుట నిత్యం వాపోయారు. ఇటీవల జగన్‌తో భేటీ అయ్యారు. జగన్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉండాలని బాలినేనికి సూచించారు. బాలినేని తిరస్కరించారు. జగన్ ధోరణిపైనే అసంతృప్తితో ఉన్న బాలినేని ఇప్పుడు పార్టీకి రాజీనామా చేశారు. ఈ వారంలోనే పార్టీ నుంచి గెలిచిన కార్పొరేటర్లతోనూ భేటీ అయ్యారు. వారికి కూడా పార్టీ మారుతున్నట్లు సంకేతాలు ఇచ్చారు. ఇప్పుడు ఎంత మంది ఆయనతో వెళతారన్నదీ చూడాలి. ఏదేమైనా బాలినేని కాంగ్రెస్ నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి.. వైసిపి వరకూ సాగింది. ఇప్పుడు పార్టీ మారబోతున్నారు. రాష్ట్రం ప్రగతి పథంలోకి వెళ్తే.. రాజకీయాలకు అతీతంగా అభినందిస్తానని రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ప్రజాశ్రేయస్సే రాజకీయాలకు కొలమానమన్నారు. విలువలను నమ్ముకునే ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, రెండు సార్లు మంత్రిగా పనిచేశానన్న తృప్తితో పాటు గర్వంగా ఉందన్నారు. రాజకీయాలు వేరు.. బంధుత్వాలు వేరు అని వెల్లడించారు. వైఎస్ఆర్ కుటుంబానికి సన్నిహితుడినైనా ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ నిర్ణయాలు సరిగా లేనప్పుడు ఖచ్చితంగా అడ్డుకున్నానని లేఖలో పేర్కొన్నారు. ఎలాంటి మొహమాటాలకు పోలేదన్నారు. అంతిమంగా ప్రజాతీర్పును ఎవరైనా హుందాగా తీసుకోవాల్సిందేనన్నారు. తాను ప్రజానాయకుడినని, ప్రజాతీర్పే తనకు శిరోధార్యమన్నారు. రాజకీయాల్లో భాష, గౌరవంగా హుందాగా ఉండాలనే నమ్మే రాజకీయాలు చేశానన్నారు. రాజకీయాలకు అతీతంగా తాను తన శక్తి మేరకు సాయం చేశానన్నారు. ఇక బాలినేని రాజీనామాతో వైసిపి అధినాయకత్వం కూడా అప్రమత్తమైంది. ఇంకా పార్టీని ఎవరెవరు వీడతారనే సమాచారం సేకరణలో ఉంది. బాలినేని రాజీనామా జిల్లా రాజకీయాల్లో తీవ్ర చర్చగా మారింది.

జగన్‌తో విభేదించా..

లిక్కర్, ఇసుక పాలసీ విషయంలోనూ జగన్ విభేదించానని బాలినేని మీడియాతో చెప్పారు. పవన్‌తో సమావేశం తర్వాత జనసేనలో చేరే తేదీని ప్రకటిస్తానని స్పష్టం చేశారు.

అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి..

(మొదటిపేజీ తరువాయి)

సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సంతృప్తికరమైన సమాధానాలు చెప్పారు. 1, 7 స్థాయి సంఘాలైన పనులు, ఆర్థిక విషయాలపై సమీక్షించారు. స్థాయి సంఘాల సమావేశానికి మూడు జిల్లాలో అధికారులు హాజరై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత శాఖల వివరాలు తెలియజేశారు. సమావేశంలో ప్రవేశపెట్టిన అన్ని ఏజెండా అంశాలు సభ్యులతో చర్చించి ఆమోదించారు. సమావేశంలో జడ్పీ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె.మాధురి, జడ్పీ అధికారులు, జడ్పీటిసిలు, 3 జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

లంచం ఆరోపణలపై విచారణ

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు ప్రాంతీయ వైద్యశాల ప్రసూతి విభాగము నందు గైనకాలజిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్.ఖాదరయ్యపై వచ్చిన అభియోగాలపై బుధవారం జిల్లా కేంద్రం నుంచి సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి విచారణ చేశారు. ఆసుపత్రిలో గైనకాలజిస్ట్‌గా పని చేస్తున్న ఖాదరయ్య ఒక ప్రసూతి కేసు విషయంలో లంచం తీసుకున్నట్లు కడప జిల్లా పోరుమామిళ్లకు చెందిన ధనుష్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. ప్రత్యేక విచారణ అధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆసుపత్రిలో డాక్టర్లను, వైద్య సిబ్బందిని కలిసి విచారించారు. సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఇందుకు సంబంధించిన నివేదికలను జిల్లా కలెక్టర్‌కి అందజేస్తామని విచారణ అధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

ఇటు ఎండుముఖం పట్టి..అటు ఉరకెత్తి..

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలోని లంకగ్రామాలతో పాటు వేమూరు, రేపల్లే నియోజకవర్గాల పరిధిలో పంటలకు అపార నష్టం వాటిల్లింది. లోతట్టులో ఉన్న పంట భూములు నేటికీ వరద నీటిలోనే ఉండిపోయాయి. వరితో పాటు కంద, పసుపు, అరటి, బొప్పాయి, తమలపాకుల తోటలకు నష్టం వాటిల్లింది. ప్రాథమిక అంచనాల ప్రకారం జిల్లాలో 86 వేల ఎకరాల్లో పంటలకు నష్టం జరిగింది.

జిల్లాలోని ఎగువ ప్రాంత రైతుల పరిస్థితి అలా ఉండగా దిగువనున్న బాపట్ల, పర్చూరు ప్రాంత రైతులు సాగు చేసిన వరిపొలాలు సాగునీరందక ఎండిపోయే పరిస్థితి తలెత్తింది. వరదల కారణంగా జిల్లాలోని మాగాణి భూములకు సాగునీరు అందించే కొమ్మమూరు కాలువపై పలు చోట్ల గండ్లు పడ్డాయి. కాలువ కట్టలు దెబ్బతిన్నాయి. కొమ్మమూరు ద్వారా సాగునీరు చివర భూములకు చేరాలంటే కాలువకు కనీసంగా 1500 క్యూసెక్కుల నీరు విడుదల చెయ్యాల్సి ఉంది. కుంకలమర్రు నుంచి కాలువలో 8 అడుగుల మేర నీటి ప్రవాహం ఉంటే చివరిభూములకు కూడా సాగునీరందుతుంది. కానీ ప్రస్తుతం కాలువలో 5 అడుగుల లోపు మాత్రమే నీరు వస్తుంది. ఈ కారణంగా వరి పైరుకు నీరు అందక మాగాణి భూములు పొడి బారిపోవడం, నెర్రెలివ్వడం జరుగుతుంది. పంటను కాపాడుకోవడం కోసం రైతులు కాలువలపై ఆయిల్ ఇంజన్లు పెట్టి పొలాలకు నీరు అందిస్తున్నారు. ఈ కారణంగా రైతులకు ఆయిల్ ఇంజన్ ఖర్చు అదనంగా చేరుతుంది. ప్రస్తుతం ఎండలు కూడా అధికంగా ఉన్నందున మాగాణి పొలాలు త్వరితంగా ఎండిపోతున్నాయి. ఎండిన వరిపంట పొలాల్లో అధికంగా కలుపు రావడంతో కూలీల ఖర్చు పెరుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గత మూడేళ్లుగా పశ్చిమ డెల్టా పరిధిలోని సాగునీటి కాలువల మరమ్మతులు లేకపోవడంతో వరదల కారణంగా కాలువకు గండ్లు పడ్డాయి. దీంతో వస్తున్న కొద్దిపాటి నీరు కూడా పంట పొలాలకు చేరే వీలులేకుండా పోతుంది. వరదల కారణంగా కొమ్మమూరు కాలవపై పలు చోట్ల పడిన గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చివేస్తేనే సాగునీరు సమృద్ధిగా విడుదల చేయడం సాధ్యపడుతుంది. ప్రజాప్రతినిధులు ఈ విషయమై తగిన చర్యలు తీసుకుని జిల్లాలోని అన్ని పంటకాల్వల గండ్లను పూడ్పించి మాగాణి రైతుల అవసరాలకు అనుగుణంగా సాగునీటిని విడుదల చేయాల్సి ఉంది.

కీచక మాస్టారుకు దేహశుద్ధి

ప్రజాశక్తి-చీరాల

పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాల్సిన ఓ లెక్కల మాస్టారు తన వక్ర బుద్ధి చూపిస్తూ లెక్క తప్పాడు. అభం శుభం తెలియని విద్యా ర్థినీలను బ్యాడ్ టచ్ చేసి వేధింపులకు గురిచేస్తూ రాక్షసానందం పొందుతున్నాడు. అతని వేధింపులు ఎక్కువ కావడంతో బాలి కలు వారి తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తల్లిదండ్రులు ఆ ఉపాధ్యాయుడి ఇంటికి వెళ్లి దేహశుద్ధి చేశారు. ఈ ఘటన చీరాల పట్టణంలో పేరు పొందిన ఓ ప్రవేటు స్కూల్లో ఆలస్యంగా వెలుగుచూసింది.

వేటపాలెం మండలం కొత్తపేటకు చెందిన ఓ టీచర్ చీరాల పట్టణంలోని ఓ ప్రయివేటు స్కూల్లో గణితం టీచరుగా పని చేస్తున్నారు. విద్యార్థినుల పట్ల వెకిలిచేష్టలకు పాల్పడుతూ బ్యాడ్ టచ్ చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నాడు. వేధింపులు తట్టుకోలేక బాలికలు తీవ్ర మనోవేదనకు గురై తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లారు. బాలికల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. అయితే యాజమాన్యం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోలేదు. ఈ కీచకుడి బాధితులు ఆ స్కూల్లో సుమారు 8 మంది వరకు ఉన్నట్టు తెలుస్తోంది. మంగళవారం చీరాల కొత్తపేటలో తన ఇంటిలో ఉన్న ఉపాధ్యాయుడిని బాలికల తల్లిదండ్రులు చితకబాది దేహశుద్ధి చేశారు. అనంతరం ఇంటి నుంచి పాఠశాల వరకు అతడిని తీసుకొచ్చి అక్కడ కూడా దేహశుద్ధి చేశారు. దిగొచ్చిన పాఠశాల యాజమాన్యం ఆ ఉపాధ్యాయుడిని పాఠశాల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రయివేట్ స్కూల్ అసోసియేషన్ దృష్టికి తీసుకెళ్లి అతనికి ఎవరూ ఉద్యోగం ఇవ్వకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు వెనుతిరిగారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-దొనకొండ

మండలంలోని గంగదేవిపల్లి గ్రామ సమీపంలోని వాగులో పూర్తిగా కాలిపోయి అక్కడక్కడా ముక్కలుగా మృతదేహం పడి ఉండటంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. దొనకొండ–దర్శి ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న వాగులో కాలిన మృతదేహాన్ని గుర్తించిన రైతులు అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్సై విజయ్‌కుమార్ సంఘటన ప్రదేశానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహం సమీపంలో జుట్టు, జాకెట్ బొందు ఉండటంతో మహిళ మృతదేహంగా భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ, త్రిపురాంతకం సీఐ హసాన్‌లు మృతదేహాన్ని, పరిసరాలను పరిశీలించారు. ఒంగోలు క్లూస్ టీమ్, డాగ్ స్వాడ్ ప్రతినిధులు పరిసరాలను పరిశీలించారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఖర్చులకు డబ్బులు ఇవ్వలేదని..

తమ్ముడిపై కత్తితో దాడి

ప్రజాశక్తి-కనిగిరి

ఇంటి ఖర్చులకు డబ్బులు ఇవ్వలేదని అక్కసుతో తమ్ముడిపై కత్తితో అన్న దాడి చేసిన సంఘటన బుధవారం రాత్రి కనిగిరి మండలం తుమ్మకుంట ఎస్సీ కాలనీలో చోటుచేసుకుంది. వివరాల్లోకెలితే.. గ్రామానికి చెందిన గడ్డం ఇజ్రాయిల్ హైదరాబాదులో బేల్దారి మేస్త్రిగా పని చేస్తూ ఇటీవల గ్రామానికి వచ్చాడు. ఖర్చులకు డబ్బులు ఇవ్వాలని ఇజ్రాయెల్‌ను తన అన్న అయిన గడ్డం నాగయ్య కోరాడు. ఇవ్వకపోవడంతో ఆగ్రహం చెంది కత్తితో దాడికి పాల్పడ్డాడు. దీంతో ఇజ్రాయిల్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని కుటుంబ సభ్యులు కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. దాడి చేసిన అనంతరం అన్న నాగయ్య గ్రామం నుంచి పరారైనట్లు బాధితులు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేయగా పోలీసులు ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించి విచారిస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండలంలోని అన్ని ఇసుక క్వారీల వద్ద రెవెన్యూ అధికారుల ఆదేశాల మేరకు వీఆర్వోలు మంగళవారం రాత్రి గస్తీ కాశారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను, ఒక జెసిబిని పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తహశీల్దార్ మధుసూదన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్వో సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఎస్ఐ సుధాకర్ వివరణ కోరగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌కు రూ.10వేలు, జెసిబికి రూ.25 వేలు అపరాధ రుసుం వేసినట్లు ఆయన తెలియజేశారు.

గ్రానైట్ కంపెనీల సాయం రూ.50.5 లక్షలు

ప్రజాశక్తి - అద్దంకి

వరద బాధితులను ఆదుకునేందుకు బ్లాక్ పెరల్ గ్రానైట్ క్వారీ అసోషియేషన్ ప్రతినిధులు ముందుకు వచ్చారు. పల్నాడు, బాపట్లకు చెందిన ఆయా సంస్థల ప్రతినిధులు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ను వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో కలిసి రూ.50.50లక్షల చెక్కును బుధవారం అందజేశారు. మను గ్రానైట్స్ రూ.5 లక్షలు, ఎ నరసింహారావు క్వారీ రూ.5లక్షలు, వీరాంజనేయ క్వారీ రూ.5లక్షలు, కామేపల్లి ఎక్స్ పోర్ట్స్ రూ.5లక్షలు, గగన్ మినరల్స్ రూ.2.5లక్షలు, సౌదామిని గ్రానైట్స్ రూ.5లక్షలు, ఇంపీరియల్ గ్రానైట్స్ రూ.4లక్షలు, గౌతమ్ గ్రానైట్స్ రూ.2లక్షలు, మధుకాన్ గ్రానైట్స్ రూ.1లక్ష, శ్రీ విష్ణు గ్రానైట్స్ రూ.1లక్ష, వీరభద్ర మినరల్స్ ప్రై.లి రూ.5లక్షలు, మన్నేపల్లి వెంకట రావు రూ.లక్ష, వీర హనుమాన్ గ్రానైట్స్ రూ.2లక్షలు, వీర హనుమాన్ మినరల్స్ రూ.2లక్షలు, స్వస్తిక్ ఎక్స్ పోర్ట్స్ రూ.2లక్షలు, కెబి రాక్స్ రూ.3లక్షలు కలిపి రూ.50.50లక్షలు అందజేశారు. వీరితో పాటు చింతా శ్రీకాంత్ రూ.లక్ష, కుర్రవానిపాలెం గ్రామస్థులు రూ.లక్ష, అనంత లక్ష్మీ రూ.87వేలు, మల్లిపెద్ది హనుమంతరావు రూ.10,116, కొట్టె రవీంద్ర రూ.లక్ష, జె పంగలూరు వెలుగు సభ్యులు రూ.1,01,116, అద్దంకి ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోషియేషన్ రూ.20,116, ఇంకొల్లు కర్రి సత్యనారాయణ రూ.50వేలు, రామకూరుకు చెందిన దూళ్లిపాళ్ల రాధ మాధవి రూ.1.70లక్షలు అందజేశారు.

సంతమాగులూరు : మండలంలోని వెల్లలచెరువు మాజీ సొసైటీ అధ్యక్షులు చింతా శ్రీధర్ బాబు రాష్ట్ర సచివాలయంలో వరద బాధితులకు సహాయార్థం మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు రూ.లక్ష చెక్కును బుధవారం అందజేశారు. పోలాండ్ దేశంలో వ్యాపారం నిమిత్తం ఉంటున్న తన తమ్ముడు చింతా శ్రీకాంత్ ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడ నగరం నీట మునగడంతో తన వంతు సహాయంగా రూ.లక్ష అంద చేయమని తనకు పంపినట్లు శ్రీధర్ బాబు తెలిపారు. అంతేకాకుండా శ్రీకాంత్ రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం జరుగుతున్న తరుణంలో అక్కడ ఉన్న భారతీయులకు తన వంతుగా సహాయ సహకారాలు అందజేశారని అన్నారు. తన తాతగారైన చింతా ఆదినారాయణ వెల్లలచెరువు మునసబుగా, సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసి ప్రజల మన్నలను పొందారని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చింతా రామారావు, చింతా వెంకయ్య పాల్గొన్నారు.

చెక్కును మంత్రి గొట్టిపాటికి అందజేస్తున్న గ్రానైట్ ఓనర్స్

రూ.లక్ష చెక్కును మంత్రి గొట్టిపాటికి అందజేస్తున్న శ్రీధర్

ఎస్‌డబ్ల్యూఎఫ్‌తో ఐక్య పోరాటాలు

ప్రజాశక్తి - చీరాల

ఐక్య పోరాటాలే ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావానికి మూలమని ఆర్టీసీ చీరాల డిపో కార్యదర్శి బొమ్మిడి శ్రీనివాసరావు అన్నారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద జెండా ఫెడరేషన్ అధ్యక్షులు కెబికె రెడ్డి ఆవిష్కరించారు. గౌరవ అధ్యక్షుడు ఎం వసంతరావు మాట్లాడుతూ ఎస్‌డబ్ల్యూఎఫ్ ఏర్పడిన తర్వాతనే ఆర్టీసీలో అనేక ఐక్య ఉద్యమాలు జరిగాయని అన్నారు. కార్మిక హక్కులు రక్షించబడ్డాయని అన్నారు. ప్రస్తుతం ఆర్టీసీ యాజమాన్యం అద్దె బసులు క్రమక్రమంగా పెంచి ఆర్టీసీని ప్రైవేటుపరం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో జెవివి నాయకులు నారపరెడ్డి, ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు తులసిరావు, రామ్మోహనరావు, భాస్కరరావు, జయరావు, వైవి రావు, వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు డి నాగేశ్వరరావు, పి కొండయ్య పాల్గొన్నారు.

వాటర్ పోల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - బాపట్ల

జాతీయ వాటర్ పోలో పోటీలకు ఉప్పాల డోనాల్డ్ వెంకట్ గౌడ్ ఎంపికయ్యారు. ఈ నెల 18నుండి 77వ వాటర్ పోలో నేషనల్ అక్వాటిక్ ఛాంపియన్ షిప్ పోటీలు కేరళలోని త్రివేండ్రం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ అక్వాటిక్ కాంప్లెక్స్‌లో జరగనున్నాయి. ఈపోటీల్లో ఎపి నుండి13మంది యువకులు పాల్గొంటున్నారు. వీరిలో బాపట్ల పట్టణానికి చెందిన ఉప్పాల డోనాల్డ్ వెంకట్ గౌడ్ ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు.

వెంకట్‌గౌడ్

విద్యార్థులకు చెక్కును అందిస్తున్న కళాశాల ప్రతినిధులు

రెడ్ రన్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ

ప్రజాశక్తి - చీరాల

రెడ్ రన్ పోటీల్లో స్థానిక వైఎ ప్రభుత్వ మహిళా కాలేజి విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ సాధించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున వైద్యారోగ్యశాఖలో విభాగమైన ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఎయిడ్స్ పై యువతలో అవగాన కొరకు రాష్ట్ర స్థాయి రెడ్ రన్ (మారథాన్) 5కెఎం పోటీలు విజయవాడలోని బీఆర్టీఎస్ రోడ్డులో మంగళవారం నిర్వహించారు. ఈ పోటీల్లో వైఎ మహిళా కాలేజీకి చెందిన వి చెన్ననీకి మహిళా విభాగంలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం, రమ్య జాయ్ తృతీయ స్థానం సాధించారు. విజేతలకు నగదు బహుమతితోపాటు ధృవీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రన్సిపాల్, అధ్యాపకులు బుధవారం అభినందించారు.

20న ఎబిఆర్ కాలేజీలో జాబ్ మేళా

ప్రజాశక్తి - రేపల్లె

జాబ్ మేళను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ రవిచంద్ర కుమార్ అన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కార్యాలయం, సీడాప్ ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సంయుక్తంగా ఈ నెల 20న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాకు రిలయన్స్ ట్రెండ్స్, డిక్సన్, అపెక్స్ సొల్యూషన్ కంపెనీలు హాజరవుతాయని తెలిపారు. 90కిపైగా ఖాళీలు ఉన్నాయని తెలిపారు. జాబ్ మేళలో ఎంపికైన విద్యార్థులకు విద్యార్హతను బట్టి రూ.10వేల నుండి రూ.15వేల వరకు ఉంటుందని తెలిపారు. ఎస్ఎస్సి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, డిప్లొమా, బిఎస్సి, ఎంఎస్సి, ఎంబిఎ, పిజి అర్హత కలిగిన 18 నుండి 35ఏళ్ల వయస్సు కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు హాజరు కావాలని కోరారు. వివరాలకు 93474 68946 నంబర్లో సిహెచ్ రవి కుమార్‌ను ప్రదించాలని సూచించారు. జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వరి పంటకు సాగునీరు ఇవ్వాలి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

వరి పంట సాగు చేసే రైతులకు సకాలంలో సాగు నీరు ఇచ్చి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలోని కోలలపూడి సచివాలయంలో రైతులు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిజిటల్ అసిస్టెంట్ వేదమనికి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సకాలంలో సాగునీరు అందకపోవడంతో వరి పండించే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడిచినప్పటికీ రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా నగదు మొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేయాలని కోరారు. సున్నా వడ్డీ పథకాన్ని రైతులకు వెంటనే వర్తింపచేయాలని కోరారు. రైతులకు అవసరమైన యూరియాను వ్యవసాయ శాఖ అధికారులతో సకాలంలో అందించాలని డిమాండ్ చేసారు. ప్రకృతి వైపరీత్యాల వలన పంటలు సక్రమంగా పండకపోవడం, పండిన పంటలకు ప్రభుత్వం నుండి గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు, కౌలు రైతులు అధిక వడ్డీతో అప్పులు చేసి వాటిని తీర్చలేక తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు మాఫీ చేయాలని కోరారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు అమలు చేయటానికి ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ నంబర్ 22 తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యేసయ్య, వల్లెపు వీరాంజి, తేలప్రోలు శివయ్య, హనుమంతరావు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద 20న ధర్నా రైతులు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు రైతు సంఘం జిల్లా నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు తెలిపారు.

వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

చెకుముకి పోస్టరు ఆవిష్కరిస్తున్న ఎంఈఓ లాజర్

25 నుండి చెకుముకి సైన్సు సంబరాలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

సైన్స్ అభివృద్ధికి జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని ఎంఇఒ పి లాజర్ అన్నారు. జెవివి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న చెకుముకి సైన్స్ సంబరాల గోడ పత్రికను ఆయన కావూరు ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఆవిష్కరించారు. అన్ని యాజమాన్యాల పాఠశాలల విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో 8, 9, 10తరగతుల విద్యార్థులకు సెప్టెంబర్ 25న పాఠశాల స్థాయిలో చెకుముకి సైన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జెవివి మండల కార్యదర్శి కుంచా రామ మోహనరావు, కాటూరు నాగేశ్వరరావు తెలిపారు. అక్టోబర్ 1న మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 96181 77825 నెంబరులో సంప్రదించాలని కోరారు. హెచ్ఎం సిహెచ్ వనజాక్షి, ఉపాధ్యాయులు తాత సుబ్బారావు, బొమ్మిడి శ్రీనివాసరావు, వాక మోహన శ్రీనివాస్ పాల్గొన్నారు.

చీరాల న్యాయవాదుల ద్వారా పశుగ్రాసం వితరణ

ప్రజాశక్తి - కొల్లూరు

చీరాల బార్ అసోసియేషన్, న్యాయవాదుల ఆధ్వర్యంలో ఒక ట్రాక్టర్ పశుగ్రాసాన్ని కొల్లూరు మండలం తోకలవారిపాలెం గ్రామంలోని దళిత కాలనీ పశువుల కాపరులకు బుధవారం పంపిణీ చేశారు. గ్రామంలోని రెండు దళిత కాలనీలో 170 కుటుంబాలకు చెందిన పశువులకు మేత అందజేశారు. దాతలందరూ నిత్యవసర సరుకులు, ఇతర సహాయాలు చేస్తున్నప్పటికీ మూగజీవాల ఆకలిని గుర్తించిన చీరాల న్యాయవాదులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ అధికారులు గుర్తించిన బాధితుల జాబితా ప్రకారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టి కృష్ణమోహన్, చీరాల న్యాయవాదులు పాల్గొన్నారు.

చీరాల : వరద ముంపులకు గురైయిన కొల్లూరు మండలం తోకావారిపాలెం గ్రామంలో పశుగ్రాసం పంపిణీ చేసేందుకు చీరాల బార్ అసోసియేషన్ న్యాయవాదులు సమకూర్చిన ట్రాక్టర్ ఎండుగడ్డిని న్యాయవాదులు బుధవారం పంపించారు. రూ.25 వేల విలువైన ట్రాక్టర్ వరిగడ్డిని కొనుగోలు చేసి పశుపోషకులకు అందించేందుకు తరలించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరవ రమేష్, సీనియర్ న్యాయవాదులు చలపతిరావు, టిజె సాయిబాబు, కామేశ్వరరావు, కె సుబ్రమణ్యం, జి గంగరాజు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

అద్దంకి : స్థానిక వాసవి నగర్లోని హరిహర గోశాలలో గోవులకు రూ.20వేల విలువైన పశుగ్రాసం రోటరీ ప్రతినిధులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాడేపల్లి దివాకరదత్తు మాట్లాడుతూ మన సమాజంలో మనిషికి పశువులకు అవినాభావ సంబంధం ఉందని అన్నారు. పశువుల పెంపకం మన జీవన విధానంలో ఒక భాగమని అన్నారు. రోటరీ మిత్రుల సౌజన్యంతో ఇస్తున్నామని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, సంకా సుబ్రహ్మణ్యం, గుళ్లపల్లి సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పశుగ్రాసం పంపిణీ చేస్తున్న చీరాల న్యాయవాదులు

రైతులతో మాట్లాడుతున్న ఎఒ శ్రీనివాసరావు

పంట సాగులో మెళకువలు

ప్రజాశక్తి - మేదరమెట్ల

మండలంలోని రావినూతల గ్రామంలో మినుము పంటపై జిఎపి పొలంబడి కార్యక్రమంలో భాగంగా సాగు మెళుకువలు ఎఒ పి శ్రీనివాసరావు వివరించారు. విత్తనం సాగు నుండి పంట కోత వరకు వివిధ దశల్లో ప్రతి వారం పొలంబడి ద్వారా రైతులను శాస్త్రీయంగా నిష్టాతులను చేసి ఆర్థికంగా నిర్ణయాత్మక శక్తిని పెంపొందించుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించటం వంటి అంశాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో విఎఎ మౌనిక, మినుము పంట సాగు రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
5
గురువారం 19 సెప్టెంబర్ 2024

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పగలగొట్టిన పోడియం

వైపాలెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో మార్పులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. బ్రిటిష్ కాలం నాటి పద్ధతులను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ మేరకు యర్రగొండపాలెం పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉండే ప్రత్యేక పోడియాన్ని రద్దు చేస్తూ ప్రజలను గౌరవించాలని నిర్ణయించింది. ఇతర ప్రభుత్వ కార్యాలయాల మాదిరిగానే ఒకే ఫ్లోర్ కింద వాటిని తెచ్చేందుకు చర్యలు తీసుకున్నారు. సబ్‌రిజిస్ట్రార్ కుర్చీని కూడా ఎత్తులో కాకుండా సాధారణ ఫ్లోరింగ్ ఎత్తులోనే ఉండాలని సూచించింది. రిజిస్ట్రేషన్‌కి వచ్చిన ప్రజలు కూర్చుని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా ఏర్పాట్లు చేయాలని, సబ్‌రిజిస్ట్రార్‌కి, ప్రజలకు మధ్య టేబుల్ తప్ప మరేమీ అడ్డంగా ఉండకూడదని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు యర్రగొండపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉన్న ప్రత్యేక పోడియాన్ని తొలగించారు.

మళ్లీ పాత స్టాంపుల విక్రయాలు..

ఆస్తుల క్రయ విక్రయాలు, రిజిస్ట్రేషన్లు, ఒప్పందాలు, అఫిడవిట్‌లకు వినియోగించే పాత స్టాంపు పేపర్లు మళ్లీ అందుబాటులోకి వచ్చాయి. వైసీపీ పాలనలో వాటి స్థానంలో ఈ-స్టాంపులను ప్రవేశపెట్టారు. దీంతో క్రయ, విక్రయదారుల నుంచి అభ్యంతరాలు వచ్చినా వాటిని గత ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదు. గతంలో నాసిక్‌లో తయారయ్యే జ్యుడీషియల్ స్టాంపులను రిజిస్ట్రేషన్, అఫిడ్విట్ ఒప్పందాలు, తదితర కార్యకలాపాలకు వినియోగించేవారు. రూ.20, రూ.50, రూ.100 స్టాంపులు సుదీర్ఘకాలంగా మన్నికగా ఉండేవి. అయితే గత వైసీపీ ప్రభుత్వం వీటిని కొనుగోలు చేయలేక నాసిక్ క్యాంపుల విక్రయాన్ని నిలిపివేసింది. ఈ-స్టాంపు పేరుతో నాసిరకం పత్రాలు అందుబాటులోకి తెచ్చింది. కొద్దిరోజులకే ఈ పత్రాలు చిరిగిపోతున్నాయంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేసినా పట్టించుకోలేదు. మరోవైపు వీటిపై సబ్ రిజిస్ట్రార్లు సమాధానం చెప్పలేక తలలు పట్టుకునేవారు. కూటమి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో సంస్కరణల పేరిట పాతవిధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది.

అటవీ శాఖ అనుమతులు రాగానే రోడ్డు నిర్మిస్తాం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి దినపత్రికలో ఈనెల 17వ తేదిన 'పాలుట్లకు పోయేదెట్లా.. దశాబ్ధాలుగా రోడ్డు లేక గిరిజన గూడెం వాసుల ఇక్కట్లు..పట్టించుకోని పాలకులు, అధికారులు' అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన ఐటిడిఏ ఇంచార్జి పీవో ఏ సురేష్ కుమార్ మాట్లాడుతూ 2022 అక్టోబర్ 27న ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు వారికి డీజీపిఎస్ చేయుట కోసం అనుమతి కోరినట్లు తెలిపారు. అనుమతి రాగానే డీజిపిఎస్ సర్వే నిర్వహించి రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు.

అనుమతులు రాగానే నిర్మాణాలు చేపడతాం

ప్రజాశక్తి దినపత్రికలో ఈనెల 17న 'మంజూరు ఒకచోట..తరగతులు మరొకచోట' అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. దీనికి ఎంజెపిఏపిబిసిబ్ల్యూఆర్ స్కూల్ (బాలురు) జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్ స్రవంతి స్పందించారు. ఈ పాఠశాల కోసం త్రిపురాంతకం మండలంలోని కేశినేనిపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 1233లో 8.63 ఎకరాల స్థలం కేటాయించారు. దీనికి స్పందించిన స్రవంతి పూర్తివివరాలు ప్రధాన కార్యాలయానికి పంపించి ఉన్నామని, వారి నుంచి పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభించడానికి అనుమతి ఇచ్చిన వెంటనే పాఠశాలలకు శాశ్వత భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

'ఆస్టర్ రమేష్'లో

జీర్ణకోశ వ్యాధికి అరుదైన చికిత్స

ప్రజాశక్తి-ఒంగోలు

ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్‌లో జీర్ణకోశ వ్యాధికి అరుదైన చికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ప్రకాశం జిల్లా, కంభం పట్టణానికి చెందిన 65 సంవత్సరాలు కలిగిన వ్యక్తి రక్తపు వాంతులతో ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌కు వచ్చారు. హాస్పిటల్స్ జీర్ణకోశ వ్యాధి వైద్య నిపుణురాలు డాక్టర్ దీవి విదేహి ఆ రోగికి ఎండోస్కోపీ పరీక్ష నిర్వహించగా కాలేయవ్యాధితో అన్నవాహిక లోపలవైపు బయట వైపు మరియు అన్నవాహిక క్రింద భాగంలో నాళాలు ఉబ్బి ఉన్నాయి. రక్తస్రావమవుతున్నట్లు నిర్ధారణ అయింది. ఎండోస్కోపీ చికిత్స ద్వారా 'గ్లూ' ను రక్తనాళాలకు పంపించి రక్తస్రావాన్ని కంట్రోల్ చేశారు. తదుపరి సిటీ స్కాన్ పరీక్ష నిర్వహించగా రక్తనాళాలు ఉబ్బి ఉండటం వల్ల మళ్లీ రక్తస్రావం అయ్యే అవకాశం ఉండటంతో దానిని తగ్గించడానికి ప్రముఖ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ తేజ సహకారం తీసుకున్నారు. డాక్టర్ తేజ చామల ఇటువంటి పరిస్థితులలో ఉన్న రోగికి అత్యాధునికమైన 'పార్ట్' చికిత్స అవసరమని నిర్ధారించి.. అన్నవాహిక దిగువ భాగంలో ఉండే సిరలలో తీవ్రమైన రక్త స్రావం జరుగుతున్న పరిస్థితులలో ఆ రక్త స్రావాన్ని ఆపడానికి తద్వారా ప్రాణహాని నుంచి కాపాడటానికి అత్యాధునిక మినిమల్ ఇన్వేజివ్ చికిత్సా విధానమైన "ప్లగ్డ్ అసిస్టెడ్ రెట్రోగ్రేడ్ ట్రాన్సవీనస్ అబ్లిటరేషన్" (పార్టీ) ప్రక్రియ ద్వారా తీవ్రమైన రక్తస్రావాన్ని ఆపడం ద్వారా రోగిని ప్రాణహాని నుంచి కాపాడారు. ప్రకాశం జిల్లాలో ఇటువంటి అత్యాధునిక చికిత్సా విధానం మొదటి సారిగా నిర్వహించిన వైద్యులను ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్‌బాబు అభినందించారు. మీడియా సమావేశంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ నల్లూరి నితిన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.వంశీకష్ణ, స్ట్రాటజీ లీడ్ డాక్టర్ కళ్యాణ్, గ్రూప్ మార్కెటింగ్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తీక్ చౌదరి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆస్టర్ రమేష్ వైద్యులు..

విద్యార్థులకు 'ఎగ్'నామం..!

ముందు వెళ్లిన వారికే 'గుడ్డు'.!

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనంలో గుడ్డు మాయమైంది. వాస్తవానికి ప్రభుత్వ నిబంధనల మేరకు వెజిటేబుల్ రైస్, ఆలు కుర్మా, గుడ్డు, చిక్కీ విద్యార్థులకు ఇవ్వాల్సి ఉంది. అయితే ఆచరణలో మాత్రం గుడ్డులో కోత విధించారు. ముందస్తుగా ప్లేట్ తీసుకొని భోజనం పెట్టేందుకు వరుసలో నిల్చున్న వారికే గుడ్డు అందుతుంది. మిగతా వారికి గుడ్లు లేకుండా 'ఎగ్' నామం పెడుతున్నారు. ఆ పాఠశాలలో మొత్తం 482 మంది విద్యార్థులు చదువుతున్నారు. వారిలో మధ్యాహ్న భోజనాన్ని 442 మంది ఆరగిస్తున్నారు. కాగా 442 కోడిగుడ్లు ఉడకబెట్టి విద్యార్థులకు భోజనంతో పాటు అందజేయాల్సి ఉండగా 340 గుడ్లు మాత్రమే ఉడకబెట్టి విద్యార్థులకు అందజేశారు. దీంతో ముందస్తుగా భోజనానికి వెళ్లిన విద్యార్థులకు మాత్రమే గుడ్డు అందింది. మిగతా వారికి గుడ్డు ఇవ్వకుండా నామం పెట్టారు. దీంతో విద్యార్థులు ఉసూరు మంటు గుడ్డు లేకుండానే భోజనం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయమై ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేముల పిచ్చిరావును వివరణ కోరగా చాలా మంది విద్యార్థులు కోడిగుడ్లు తినడం లేదని చెప్పారు. అందుకే తగ్గించి వడ్డిస్తున్నామని తెలిపారు.

మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

ఆస్తుల కన్నా ఆరోగ్యం మిన్న

ఒంగోలు డిఎస్‌పి రాయపాటి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఆస్తుల కన్నా ఆరోగ్యం ముఖ్యమని, ఆరోగ్యం లేకపోతే ఎంత ధనం ఉన్నా నిష్ప్రయోజనమని ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు అన్నారు. సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలు రంగారాయుడు చెరువు కట్టపైన ఆధునీకరించిన స్టేజిని డీఎస్పీ ప్రారంభించారు. ఒంగోలు రంగారాయుడు చెరువు కట్టపై వాకర్స్ కోసం ఏర్పాటుచేసిన అరుగును సూర్యశ్రీ దివ్యాంగులు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకష్ణ గతంలో ఏర్పాటు చేశారు. అయితే అది కొన్నాళ్లుగా శిథిలావస్థకు చేరి ఉపయోగకరంగా లేకపోవటంతో ప్రవాస భారతీయుడు ఘట్టమనేని కార్తీక్ వారి తండ్రి కృష్ణారావు జ్ఞాపకార్థం వారి ఆర్థిక సహకారంతో అరుగును మళ్లీ ఉపయోగంలోకి తీసుకొచ్చారు. స్టేజిని డి.ఎస్.పి ప్రారంభించారు. ట్రస్ట్ నిర్వాహకులు షేక్ సర్దార్ షహనాజ్ దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ట్రస్టు వ్యవస్థాపకులు మండవ మురళీకష్ణ మాట్లాడుతూ లక్ష రూపాయలతో అరుగును గ్రానైట్‌తో ఆధునీకరించామని, వాకర్స్ వ్యాయామం చేసుకోవటానికి అనువుగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ సలహాదారులు మండవ సుబ్బారావు, ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు తమ్మిశెట్టి రమాదేవి పాల్గొన్నారు.

స్టేజిని ప్రారంభిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

నిలిచిన టిబి నిర్ధారణ పరీక్షలు

ఏరియా వైద్యశాలలో టెక్నీషియన్ లేకపోవడమే కారణం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలో ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఆర్‌టిపిసిఆర్ మిషన్ ఉన్నప్పటికీ టిబి నిర్ధారణ పరీక్షలు చేసేందుకు గత ఏప్రిల్ నెల నుంచి ల్యాబ్ టెక్నిషియన్ లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు, మూడు వారాల నుంచి తగ్గని తీవ్రమైన దగ్గు, జ్వరం తదితర లక్షణాలతో ప్రభుత్వ వైద్యశాలకు వస్తే ఆ రోగికి టిబి వచ్చిందని నిర్ధారణ చేసేందుకు ఆర్‌టిపిసిఆర్ మిషన్ అందుబాటులో ఉంది. టిబి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసేందుకు సౌకర్యం ఉంది. అయినప్పటికీ వ్యాధి నిర్ధారణ చేసే ల్యాబ్ టెక్నిషియన్ లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత్యంతరం లేక మార్కాపురం తదితర ప్రాంతాలకు వెళ్లి టిబి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. దీనికి తోడు కోర్సు ప్రకారం టిబి వ్యాధిగ్రస్తులు మందులు వాడిన తర్వాత జబ్బు తగ్గిందో లేదో పరీక్ష చేయించుకోవాలన్న ల్యాబ్ టెక్నిషియన్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని టిబి నిర్ధారణ పరీక్షలు చేసేందుకు ల్యాబ్ టెక్నిషియన్‌ను ఏర్పాటు చేయాలని రోగులు కోరుతున్నారు.

పాలుట్ల కుర్రోడికి ఎంబిబిఎస్ సీటు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మల్లేష్ నాయక్

యర్రగొండపాలెం మండలంలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో గల పాలుట్ల గిరిజన గూడేనికి చెందిన నేనావత్ లక్ష్మీబాయి, నేనావత్ బలరాం నాయక్‌లకు ఇద్దరు సంతానం. వారిలో పెద్దవాడైన నేనావత్ మల్లేష్ నాయక్ నీట్‌లో అత్యధిక మార్కులు సాధించి ఎంబిబిఎస్ సీటు పొందాడు. మల్లేష్ నాయక్ తల్లిదండ్రులిద్దరు పొలం పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు. వారిది పేద కుటుంబం. మల్లేష్ నాయక్ ఇంటర్మీడియట్ అనంతరం మల్లేష్ నాయక్ ఎలాంటి శిక్షణ తీసుకోకుండానే జాతీయ స్థాయిలో జరిగినచ నీట్ పరీక్షలో ర్యాంకు సాధించాడు. ఎస్టీ కేటగిరిలో 2710 ర్యాంకు కైవసం చేసుకున్నాడు. దీంతో మల్లేష్ నాయక్‌కు రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు కేటాయించారు. ఈనెల 19న కళాశాలలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో దట్టమైన నల్లమల అటవీ ప్రాంతానికి చెందిన గిరిజన విద్యార్థి ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల పాలుట్ల గిరిజన గూడెం వాసులతో పాటు మల్లేష్ నాయక్‌ను పలువురు అభినందించారు.

మాట్లాడుతున్న సూపరింటెండెంట్ వరుణ్‌రెడ్డి

హెచ్‌ఐవి నిర్మూలనపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

హెచ్‌ఐవి నిర్మూలనపై అవగాహన కలిగి ఆ వ్యాధులకు గురికాకుండా ఉండాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రకాశం జిల్లా కారాగార సూపరింటెండెంట్ పి.వరుణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాపట్ల, ప్రకాశం జిల్లాల హెచ్‌ఐవి, ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన సంస్థల ఆధ్వర్యంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివిసాగర్ అధ్యక్షతన లెప్రసీ ఇండియా, గ్రో స్వచ్ఛంద సంస్థ సమన్వయంతో ఒంగోలు జిల్లా కారాగారంలోని ముద్దాయిలకు 'మీకు తెలుసా' అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో జైలర్ ఎం.శ్రీనివాసులు, ఒంగోలు రిమ్స్ హాస్పటల్ డి.ఎస్. ఆర్.సి కౌన్సిలర్ ఎం.శ్రీనివాసరావు, హెల్ప్ టి ఏ ప్రాజెక్టర్ డైరెక్టర్ బివి.సాగర్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో ఎంఇఒ గంగాధరరావు

టిఎల్ఎంతో విద్యాబోధన చేయాలి

ప్రజాశక్తి అద్దంకి

పట్టణంలోని శ్రీ ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల్లో బుధవారం జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు, ఎంఇఒ గంగాధరరావు మాట్లాడారు. అన్ని పాఠశాలలో 10 గంటల్లోపు విద్యార్థుల హాజరు తప్పక నమోదు చేయాలన్నారు. అధికారులు పాఠశాలను సందర్శించినపుడు పాఠశాలకు సంబంధించిన అన్ని వివరాలు తెలిపే ప్రొఫైల్ చూపాలన్నారు. రిజిస్టర్ నందు గల అందరు విద్యార్థులు పాఠశాలకు హాజరుగునట్లు ఉపాధ్యాయులు భాధ్యత వహించాలని అన్నారు. గతేడాది పాఠశాల్లో చదివిన ఏ విద్యార్థి డ్రాపౌట్ కాకుండా చూడాలని అన్నారు. తరగతి గదిలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శించి బోధించాలని చెప్పారు. వారంతపు పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఎంఇఒ సుధాకరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరు పాఠశాల ఎడ్యుకేషన్ వెబ్ సైట్‌లోని టీచర్ రిసోర్స్ బుక్ ఉపయోగించుకొని విద్యార్థుల ప్రమాణాలు పెంచాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంకు సంబందించిన అన్ని రికార్డులు అప్డేట్‌గా ఉండాలన్నారు. సమావేశంలో కాంప్లెక్స్ సెక్రటరీ శ్యామల, రిసోర్స్ పర్సన్ ధనలక్ష్మి, పుణ్యవతి పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ నారాయణస్వామిని సత్కరిస్తున్న దృశ్యం

ప్రిన్సిపాల్ నారాయణకు ఘన సత్కారం

ప్రజాశక్తి - వేటపాలెం

గురుకుల పాఠశాల విద్యా కమిటీ ఆధ్వర్యంలో సాహితీవేత్త నారాయణ స్వామిని బుధవారం ఘనంగా సత్కరించారు. కాలోజీ నారాయణ 110వ జయంతి సందర్భంగా పిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణస్వామి హైదరాబాదులో పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ వైస్ చైర్మన్ కె కోటి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తకం బహుకరించిన ఆళ్ళమూడి ప్రభాకరరావు

పోటీ పరీక్షల శిక్షణ పుస్తకం బహూకరణ

ప్రజాశక్తి - కొల్లూరు

సీనియర్ రిటైర్డ్ ఐఆర్‌టిఎస్ అధికారి డాక్టర్ అప్పికట్ల భరత్ భూషణ్ రచించిన విజయానికి మార్గదర్శి పోటీ పరీక్ష కరదీపిక పుస్తకంను స్థానిక గ్రంథాలయం, ప్రభుత్వ, ఎయిడెడ్, గవర్నమెంట్ బాల, బాలికల పాఠశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్, ఎస్‌సి, ఎస్‌టి ఫోరం జాతీయ కోఆర్డినేటర్ స్థాపకుడు ఆళ్ళమూడి ప్రభాకరరావు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పుస్తకం పోటీ పరీక్షలకు, సివిల్స్ గ్రూప్స్ రాసే అభ్యర్థులకు ఉపయోగ పడుతుందని అన్నారు. విద్యా కమిటీ చైర్మన్ కొమ్ము తులమాన్, యాక్ట్ ప్రతినిధులు అత్తోట ప్రమోద్, అలపర్తి బాబు పాల్గొన్నారు.

సుబాబుల్ సాగుకు రైతుల ఆసక్తి

ప్రజాశక్తి - పంగులూరు

నిన్న, మొన్నటి వరకు సుబాబుల్ కర్రకు ధర లేదని, సుబాబుల్ సాగుపై విరక్తి చెంది, సుబాబుల్ తోటలను పీకివేసి ఇతర పంటను సాగు చేస్తున్న రైతులు ఒక్కసారిగా సుబాబుల్ సాగుపై మళ్లీ ఆసక్తి చూపుతున్నారు. సుబాబుల్ తీసేసిన పొలాల్లో కూడా మళ్లీ సుబాబుల్ సాగు చేస్తున్నారు. పత్తికి తెల్ల దోమ సోకి పత్తి రైతులంతా నష్టాలకు గురై అప్పుల పాలైన నేపథ్యంలో ఈ ప్రాంతంలో సుబాబుల్, జామాయిల్ తోటలు సాగు చేయటానికి ముందుకు వచ్చారు. సుమారు 37ఏళ్ల క్రితం మండలంలో సుబాబుల్, జామాయిల్ పంటను సాగు చేయటం ప్రారంభించారు. మండలంలో 30 వేల ఎకరాల సాగు భూమి ఉంటే అందులో 10వేల ఎకరాలకుపైగా సుబాబుల్, జామాయిల్ సాగు చేశారు. వీటికి పెట్టుబడి చాలా తక్కువగా ఉంటుంది. మొదట వ్యవసాయం చేసి మొక్కలు నాటి ఒకసారి బలం మందు వేసిన తరువాత ఇక వాటిని జాగ్రత్తగా కాపాడుకోవడమే తప్ప ఎలాంటి పెట్టుబడి అవసరం లేదు. మూడు నుండి నాలుగేళ్లకు పంట చేతికి వస్తుంది. మొదట్లో సుబాబులు, జామాయిలు కర్రకు మంచి డిమాండ్ ఉండేది. మార్కెట్ యార్డు ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసి పేపర్ మిల్లులకు తరలించేది. రైతులంతా ఎంతో ఉత్సాహంగా సుబాబుల్, జామాయిల్ సాగు చేశారు. రైతులకు కూడా ఇది ఎంతో ఉపయోగంగా ఉంది. అయితే తర్వాత కాలంలో ఇందులోకి బ్రోకర్లు, మధ్యవర్తులు ప్రవేశించి రైతాంగాన్ని మోసం చేసి సుబాబుల్, జామాయిల్ కర్రకు ధరలేకుండా చేశారు. పేపర్ మిల్లు యాజమాన్యాలు లాభాలను ఆశించి రైతాంగ సంక్షేమాన్ని మరిచిపోయి మధ్యవర్తులు, బ్రోకర్ల చేతిలో వ్యాపారాన్ని దించింది. దీంతో కర్రకు ధర లేకుండా పోయింది. గతేడాది టన్ను సుబాబుల్ కర్ర రూ.వెయ్యి కూడా పలకలేదు. దీంతో విరక్తి చెందిన రైతాంగం సుబాబుల్ పంటను ఇక తీసివేయాలనే నిర్ణయానికి వచ్చారు. సుబాబులు కర్ర కొట్టిన తర్వాత ఆ పొలాల్లో ఆ పంట లేకుండా చేసేందుకు మొద్దులు కూడా పీకేయాల్సి వచ్చేది. ఆ ఖర్చు కూడా పెట్టలేక రైతులు కొంతమందికి ఉచితంగా కర్ర కొట్టుకోమని వదిలేశారు. సుబాబుల్ సాగు ఉండదని రైతాంగం అంతా భావిస్తున్న తరుణంలో ఒక్కసారిగా సుబాబుల్ ధరలు బాగా పెరిగిపోయాయి.

ఏపుగా పెరిగిన సుబాబుల్ తోట

ఇటీవల నాటిన సుబాబుల్ మొక్కలు

ప్రస్తుతం టన్ను రూ.5వేల నుండి రూ.6వేల వరకు పలుకుతుంది. దీంతో రైతులు ఆలోచనలో పడ్డారు. మిర్చి, శనగ, పత్తి వంటి పంటలతో పోల్చుకుంటే సుబాబుల్ సాగు ఎంతో ఉత్తమమని భావిస్తున్నారు. గత కొన్నేళ్లుగా శనగ ,మిర్చి, పత్తి పంటలను ఎంతో ఆసక్తితో సాగు చేసి, చివరకు గిట్టుబాటు ధరలు లేక నష్టపోయిన రైతాంగం సుబాబుల్ పంటను మళ్ళీ సాగు చేయాలని నిర్ణయించుకుంటున్నారు. ఇప్పుడిప్పుడే విత్తనాలు విత్తుతున్నారు. ఎకరాకు రెండు కిలోలు విత్తనాలతో సరిపోతుందని పలువు రైతులు ప్రజాశక్తికి తెలిపారు. పెట్టుబడి తక్కువతో ఎలాంటి వ్యవసాయ పనులు లేకుండా రైతులకు మంచి ఆదాయాన్ని తెచ్చిపెట్టే సుబాబుల్ సాగు ఈ ఏడాది గణనీయంగా పెరిగే అవకాశం ఉందని రైతులు అంటున్నారు.

సామాజిక తనిఖీల్లో బయటపడ్డ అవినీతి

ప్రజాశక్తి - కారంచేడు

పేదలకు పని లేని దినాల్లో 100రోజుల పాటు పనులు చూయించి ఉపాధి కల్పించే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం మండలంలో అభాసు పాలవుతుంది. కార్మికులు లేకుండానే స్థానిక నాయకులు, అధికారులు పనులు చేయించినట్లు రికార్డులు సృష్టించారు. భారీ స్థాయిలో అవినీతికి పాల్పడ్డట్టు తెలిసింది. మండలంలోని స్వర్ణ పంచాయతీలో 2023-24లో జరిగిన ఉపాధి హామీ పనుల్లో భారీ స్థాయిలో అవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీల్లో బయటపడింది. గ్రామంలో జరిగిన పనులపై బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో పంచాయతీ పరిధిలో రూ.1.69కోట్ల విలువైన పనులైన రోడ్లు, డ్రైనేజీ తవ్వకాలు, సచివాలయ భవనాల నిర్మాణాలు వంటివి జరిగాయని తెలిపారు. ఈ పనుల్లో భారీ స్థాయిలో అవకతవకలు జరిగినట్లు గుర్తించినట్లు అధికారులు ప్రకటించారు. స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ నవ్య ఐదేళ్ల క్రితం పెళ్లి చేసుకొని వేరే ప్రాంతానికి వెళ్లిపోగా ఆమె తండ్రి పూర్ణ చంద్రవే ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించారు. ఈ ఉపాధి పనులన్నీ పర్యవేక్షించినట్లు తెలిపారు. కొంత మంది చనిపోయిన వ్యక్తులు ఉపాధి పనులు నిర్వహించినట్లు రికార్డుల్లో చూయించారు. వారి పేరుతో కూడా నగదు డ్రా చేసుకున్నట్లు విచారణలో తేలిందని అన్నారు.

సామాజిక తనిఖీలో మాట్లాడుతునన అధికారులు

పనులు చేయకుండానే పనులు చేసినట్లు మరి కొంత మంది పేరుపై ఉపాధి పనుల నగదు విత్ డ్రా చేసుకున్నట్లు తెలిపారు. స్థానికంగా పనిచేస్తున్న వాలం టీర్లు కూడా ఎక్కువ సంఖ్యలో ఉపాధి పనుల్లో పాల్గొన్నట్లు వారి పేరును కూడా నగదు డ్రా చేసినట్లుగా తెలిపారు. వాలంటీర్లుగా పని చేస్తున్న వ్యక్తులు మూడు రోజులు మాత్రమే అన్ని దినాలు చేయాలని, మిగిలిన దినాల్లో పనులు చేస్తానికి అవకాశం లేదని ప్రభుత్వం ఆదేశాలు ఉన్న బేఖాతారు చేసినట్లు తెలిపారు. కాలువ త్రవ్వకాల పనిలో ఐదు వారాలు ఉపాధి పనులు నిర్వహించి రూ.2.73 లక్షలు ఖర్చుయినట్లు రికార్డులో చూయించి పనులు నిర్వహించిన కార్మికులు ఎక్కడ మస్టర్లలో సంతకాలు పెట్టలేదని తెలిపారు. మరొక ప్రాంతంలో కాల్వపనుల్లోని ఆరు వారాలు పనులు నిర్వహించినట్లు తెలిపారు. దీనికోసం రూ.2.13లక్షలు నిధులు డ్రాజేసినట్లు తెలిపారు. దీనికోసం పనిచేసిన కార్మికులు ఎక్కడా మాస్టర్లలో సంతకాలు చేయలేదని చెప్పారు. పంచాయతీలో 941 క్యూబిక్ మీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.5.63 లక్షల బిల్లు పెట్టి నగదు డ్రా చేశారని తెలిపారు. మరొక ప్రాంతంలో 927 క్యూబిక్ మీటర్ల రోడ్డు పనుల నిమిత్తం ఉపాధి హామీ పథకం కింద పనులు చేసినట్లు రూ.26400 నగదు బిల్లు డ్రా చేసినట్లు చెప్పారు. మట్టి పని నిమిత్తం రోడ్డు నిర్మాణం కోసం రూ.3.91లక్షలు ఖర్చు అయినట్లుగా బిల్లు పెట్టి నగదు డ్రా చేసినట్లు తెలిపారు. అయితే ఈ రోడ్డు పనుల నిమిత్తం నిర్మాణానికి ఇసుక, మట్టి, మౌలిక వసతులైన వస్తువులను ఎక్కడ నుంచి తెచ్చారు? ఎంత ఖర్చుపెట్టి తెచ్చారు? ఎన్ని కిలో మీటర్ల నుంచి ఈ వస్తువులు పనులు జరిగే ప్రాంతానికి తెచ్చినట్లు వివరాలు ఏమి రికార్డుల్లో లేవని అధికారులు చెప్పారు. పనులు జరిగిన ప్రాంతంలో ప్రారంభం నుంచి పని పూర్తయినంతవరకు విడతల వారీగా ఫోటోలు, వివరాలను రికార్డుల్లో పొందుపర్చాలని, అవి ఎక్కడ కనిపించలేదని తెలిపారు. దీనిపై మండల స్థాయిలో 19న జరిగే సమావేశంలో ఎటువంటి నిర్ణయం తీసుకోవాలో జిల్లా అధికారులకు నివేదిస్తామని తెలిపారు. సభలో ఎంపిడిఒ ఎం లక్ష్మీనారాయణ, సర్పంచి ఎం మధు సూధన్, కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఉపాధి హామీ మండల స్థాయి అధికారి, వార్డు సభ్యులు హాజరు కాలేదు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో రాగితీగ చోరీ

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని కొమ్మాలపాడు గ్రామ పరిసర ప్రాంతాల్లో రాత్రులందు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను దొంగించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈపాటికే రైతులు మెట్ట పొలాల్లో మిరప, కంది, మొక్కజొన్న, బొప్పాయి పంటలను విద్యుత్ మోటార్ల కింద సాగు చేశారు. ఈ తరుణంలో మంగళవారం రాత్రి పొలాల్లో సిమెంట్ దిమ్మె మీద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ స్తంభానికి ఉన్న విద్యుత్ తీగలను కత్తిరించి ట్రాన్స్‌ఫార్మర్‌ను కిందకు దించి పగులగొట్టి అందులోని రాగి తీగను దొంగిలించారు. దీంతో తెల్లవారిన తర్వాత పొలాలకు వెళ్లిన రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ పగులగొట్టడం చూసి లబోదిబోమంటున్నారు. మళ్లీ కొత్త ట్రాన్స్ ఫార్మర్ బిగించడానికి అధికారులకు నెలల సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతలో రూ.లక్షలు ఖర్చు చేసి సాగు చేసిన పంటలు ఎండిపోతాయని రైతులు వాపోతున్నారు. ఇటీవల ఈ ప్రాంతాల్లో విద్యుత్ మోటార్లు, ట్రాన్స్ పారాలు అధికంగా చోరీలు జరుగుతున్నాయి. పోలీసులకు ఫిర్యాదులు

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో రాగితీగ చోరీ
పగులగొట్టిన ట్రాన్స్‌ఫార్మర్ (ఇన్‌సెట్‌లో)

చేసినా ఫలితం లేకుండా పోతుందని రైతులు అంటున్నారు. చోరీలకు పాల్పడుతున్న దొంగలను పోలీసులు గుర్తించి కఠిన శిక్షలు వేయాలని, చోరీకి గురైన విద్యుత్ ట్రాన్స్ పారాలు వెంటనే బిగించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పిచ్చిచెట్లను తొలగిస్తున్న దృశ్యం

బీఆర్‌కె చొరవతో చెట్లు తొలగింపు

ప్రజాశక్తి - నిజాంపట్నం

పంచాయతీలోని ఎక్స్ మిలటరీ కాలనీలోని సీసీ రోడ్లకు ఇరువైపులా పిచ్చి చెట్లు, మొక్కలు ఏపుగా పెరగడంతో విషపురుగులు చుట్టుపక్కల ఇళ్లల్లో ప్రవేశిస్తున్నాయని, తొలగించాలని స్థానిక ప్రజలు తెలుగుదేశం సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణను కోరారు. స్పందించిన అయన వెంటనే తన సొంత ఖర్చులతో జెసిబిని ఏర్పాటు చేసి రోడ్లకు ఇరువైపులా తొలగింపును చేపట్టారు. స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. శీలం కోటయ్య, కూరగంటి ఖుషి బాబు, శీలం పవన్ కుమార్, గుడిమోటి గోకర్ణయ్య, గుడిమోటి స్వాములు ఉన్నారు.

ఈ క్రాప్ నమోదు పరిశీలిస్తున్న ఎఒ సుబ్బారెడ్డి

23వరకు ఈ క్రాప్ బుకింగ్ పొడిగింపు

ప్రజాశక్తి - పంగులూరు

ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన పంటలకు ఈ క్రాప్ట్ బుకింగ్ నమోదు చేసుకోవడానికి ఈ నెల 23వరకు గడువు పొడిగించినట్లు ఎఒ డి సుబ్బారెడ్డి తెలిపారు. 23లోపు సాగు వివరాలు రైతు సేవా కేంద్రం సిబ్బందికి ఇచ్చి పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. మండలంలోని తూర్పు కొప్పెరపాడు, చందలూరు, నూజిలపల్లి గ్రామాల్లో ఈక్రాప్ నమోదును ఆయన బుధవారం పరిశీలించారు. 25నుంచి 27వరకు ఈ క్రాప్ట్ ప్రతులు సేవా కేంద్రాల్లో ప్రదర్శిస్తామని చెప్పారు. ప్రతి రైతు ఈ క్రాఫ్ట్ నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు చేయించుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాలు వలన పంట నష్టం జరిగినా, పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు అమ్ముకోవాలన్న, సున్నా వడ్డీ రాయితీ పొందాలన్నా, ఉచిత పంటల భీమా పొందాలన్నా తప్పనిసరిగా పంట నమోదు చేయించుకుని ఉండాలని సూచించారు. రైతులు పంటల నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యుత్ కోతలు ఎత్తేయాలని ఆందోళన

ప్రజాశక్తి - ముండ్లమూరు

విద్యుత్ కోతలు ఎత్తివేయాలని మండ లంలోని నాయుడు పాలెం పంచా యతీలోని రావిపాడు గ్రామానికి చెందిన రైతులు బుధ వారం ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత మూడు రోజులుగా వ్యవసాయానికి విద్యుత్ కోతలు విధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ నిలిపివేయడంతో సాగు చేసుకున్న మొక్కజొన్న, వరి, మిరప, పొగాకు పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. షేర్ నెట్లో మిరప మొక్కలు అధిక రేట్లు పెట్టి కొనుగోలు చేసి నాడుకోవడానికి రైతులు సిద్ధపడగా విద్యుత్ కోతలు విధించడంతో తీవ్రంగా నష్టపోతున్నామని పేర్కొన్నారు. దీనిపై ఎడిఇ కె పిచ్చయ్యని వివరణ కోరగా ఒంగోలు విద్యుత్ సబ్‌స్టేషన్లో మరమత్తులు చేపట్టడంతో తప్పనిసరి పరిస్థితుల్లో అద్దంకి నుండి వచ్చే విద్యుత్తు లైన్లో శంకరాపురం, మారెళ్ళ ,అగ్రహారం, ఈదర గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలిగిందని పేర్కొన్నారు. మరో రెండు రోజుల్లో మరమ్మత్తులు పూర్తి చేస్తామని తెలిపారు.

అప్పుడు వరద..నేడు కరువు

ప్రజాశక్తి - రేపల్లె

రైతులకు కష్ట, నష్టాలను తప్పడంలేదు. ఖరీఫ్ సీజన్ ఆరంభంలో అతివృష్టి, అనావృష్టితో తుఫాన్ రూపంలో అన్నదాతలను కోలుకోలేని దెబ్బతీశాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి నాట్లు ఆలస్యం వేశారు. ఆ తరువాత భారీ వర్షాలు పడటంతో పొలాలు నీట మునిగాయి. రైతులు అష్ట కష్టాలు పడి వరిని బతికించుకుంటే ప్రస్తుతం సాగునీరు అందక ఆరంభంలోనే వరిపైరు ఎండిపోయింది. నీరు అందుబాటులో వున్న ప్రాంతాల్లో అష్టకష్టాలు పడి వరి పంటను ఆయిల్ ఇంజన్ల ద్వారా కాపాడుకుంటున్నారు. మండలంలోని ఉయ్యూరు వారి పాలెం, మోర్లవారిపాలెం, తురకపాలెం, వేజెండ్ల వారి లంక, బేతపూడి, నల్లూరుపాలెం, పెనుమూడి, గంగిడి పాలెం, మృత్యుంజయ వారిపాలెం, చాటగడ్డ, మైనేనివారి పాలెం గ్రామాల్లో వరి పొలాలు ఎండకు ఎండిపోతున్నాయి. మరో వారంలోపు నీరు అందకపోతే అనావృష్టితో రైతులు తీవ్రంగా దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సబ్ డివిజన్‌లోని రేపల్లె, నగరం, నిజాంపట్నం, రేపల్లె రూరల్, చెరుకుపల్లి, భట్టిప్రోలు మండలాల పరిధిలో సుమారు 40వేల ఎకరాల్లో వరి పంట వెద సాగు పూర్తిగా ముంపుకు గురై పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ ఉన్నతాధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. గత వారం రోజులుగా మండుటెండలు ఎక్కువగా ఉండి ఉష్ణోగ్రత ప్రభావం అధికంగా ఉండటంతో వరి పొలాలకు సాగునీరు అందక ఎండిపోయి దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంట భూములకు సాగు నీరు అందించాలని రైతులు కోరుతున్నారు.

ఓజోన్ రక్షణతోనే జీవరాశులకు మనుగడ

మాట్లాడుతున్న హెచ్‌ఎం గుమ్మా శ్రీనివాసరావు

ప్రజాశక్తి వేటపాలెం, చీరాల

ఓజోన్ పొర పరిరక్షణ ప్రతి ఒక్కరిబాధ్యతని హెచ్‌ఎం గుమ్మా శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా మండలంలోని కొత్తపేట జెడ్‌పి ఉన్నత పాఠశాల నందు రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్యావరణంపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక జీవనం పేరిట రిఫ్రిజి రేటర్లు, ఎయిర్ కండీషనర్ల వాడకం పెరగడం కూడా ఓజోన్ పొరపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. కాలుష్యం వల్ల ఓజోన్ పొర నెమ్మదిగా కరుగు తున్నట్లు పర్యావరణ నిపుణులు గుర్తించారని న్యాయ నిర్ణీతగా వ్యవహరించిన నాగరత్నం తెలిపారు. ఓజోన్ పొరపై వాహనాల నుంచి వెలువడే క్లోరోఫోరో కార్బన్ తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అప్కాస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి, మీర్జాన్, వసంత కుమార్, నాగేంద్రరావు, నాగరత్నం పాల్గొన్నారు.

చీరాల : ఓజోన్ పొర పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఎపి శాస్త్ర సాంకేతిక మండలి జిల్లా కో ఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి, జాండ్రపేట ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పి పూర్ణ చంద్రరావు అన్నారు. ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పర్యావరణంపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలురువు మాట్లాడుతూ ఆధునిక జీవనం పేరిట రిఫ్రిజి రేటర్లు, ఎసిల వాడకం పెరగడం కూడా ఓజోన్ పొరపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. ఓజోన్ కరుగుతున్నట్లు పర్యావరణ నిపు ణులు గుర్తించారని న్యాయ నిర్ణీతగా వ్యవహరించిన జెవి నాగలక్ష్మి తెలిపారు. ఓజోన్ పొరపై వాహనాల నుంచి వెలువడే క్లోరోఫోరో కార్బన్ తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి శవనం చంద్రా రెడ్డి, విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త చెంగలరావు పాల్గొన్నారు.

బహుమతులు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రకటన

IN THE COURT OF : HON'BLE JUDGE, FAMILY COURT - CUM - VIII ADDL. DISTRICT JUDGE, ONGOLE.
O.S. NO. 88/2022

Between :
చుండూరి నాగ కేశవరావు .....వాది
వూటుకూరి వెంకట బాబురావు ఇతరులు
...ప్రతివాదులు

ప్రతివాది 4 : బాపట్ల జిల్లా (గతం- ప్రకాశంజిల్లా), చీరాల మండలం, ఈపూరుపాలెం శివారు, బుర్లవారి పాలెం పంచాయతీలోని యన్.టి.ఆర్. కాలనీ కాపురస్తుడు షేక్ చిన్న మస్తాన్ గారి కుమారుడు షేక్ రఫీ, వయస్సు 51 సం॥లు.

నా క్లయింట్ పై నెంబరు దావాలో 4వ ప్రతివాదికి న్యాయస్థానం ద్వారా సమన్లు పంపిననూ, సదరు 4వ ప్రతివాది సమన్లు అందుకోకుండా బుద్ధిపూర్వకంగా న్యాయస్థానమునకు హాజరు కావటం లేదు. ది. 06-09-2024న శ్రీ కోర్టువారు 4వ ప్రతివాది హాజరు కొరకు, పేపరు ప్రకటన ద్వారా సమన్లు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున 4వ ప్రతివాది ది. 01-10-2024న ఉదయం 10-30 గం. పైన పేర్కొన్న న్యాయస్థానము నందు ప్రత్యక్షంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ కోర్టు నందు హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేనియెడల దావా పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదాతేది : 01-10-2024

స్థలం : విజయవాడ. **జి.యన్.స్వామి,**
తేది: 18-9-2024 **అడ్వకేట్, విజయవాడ.**
సెల్ నెం : **9849613731**

పంట నష్టం రైతుల జాబితా ప్రదర్శన

ప్రజాశక్తి - వేమూరు

మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో సామాజిక తనిఖీ నిమిత్తం పంట నష్టం తుది జాబితాను రైతుల అవగాహన కోసం రైతు సేవా కేంద్రాలు, సచివాలయాల వద్ద ప్రదర్శించినట్లు వ్యవసాయ అధికారి సిహెచ్ సునీత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం లోని 11 రెవెన్యూ గ్రామాల పరిధిలో 3,509 మంది రైతులు ఉండగా 5622 ఎకరాల భూమిలో వరి సాగు చేశారని తెలిపారు. దీనిలో 4962ఎకరాలు అధిక వర్షాలకు దెబ్బతిని నష్టం జరిగినట్లు నమోదు చేసినట్లు తెలిపారు. జాబితాను పరిశీలించుకున్న రైతులు ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చని పేర్కొన్నారు. రైతులు అందరూ ఈ పంట నమోదు, ఈకెవైసీ ఈనెల 23లోగా చేయించుకోవాలని సూచించారు.

చెరుకుపల్లి : భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేసినట్లు ఎఒ టి బాలాజీ గంగాధర్ తెలిపారు. నష్టపోయిన రైతుల వివరాలను అన్ని గ్రామ పంచాయతీల్లోని రైతు సేవా కేంద్రాల్లో జాబితాలను నోటీసు బోర్డులో ప్రకటించినట్లు తెలిపారు. అభ్యంతరాలు, సవరణలు ఉంటే 19న తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఎఇఒలు మాధవి, ప్రియాంక, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - ముండ్లమూరు

మావేశంలో మాట్లాడుతున్న ఎఒ ఫరూక్

స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో డాక్టర్ చావలి సునీత, రాష్ట్ర సమాచార కమిషనర్ మౌలిక ఉత్తర్వులు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టంపై అవగాహన సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ ఎస్‌కెఎండి ఫరూక్ మాట్లాడారు. సమాచార హక్కు చట్టం 2005 మే 11న పార్లమెంట్ ఆమోదం పొందినట్లు తెలిపారు. అదే ఏడాది జూన్ 15న రాష్ట్రపతి ఆమోదిం చారని తెలిపారు. 2005 అక్టోబర్ 12న అమలులోకి వచ్చింది. సమాచార హక్కు ప్రకారం ఏ అధికారి యంత్రాంగం నియంత్రణ కింద ఉన్న ఏ సమాచారా న్నయినా పొందగలిగే హక్కు ఉందని అన్నారు. అధికార యంత్రాంగం పారదర్శకం, జవాబు తనాన్ని తీసుకోవడం, అవినీతిని అరికట్టడం, ప్రభుత్వ విధానాలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని చెప్పారు. డిప్యూటీ తహశీల్దారు జి పుల్లారెడ్డి, ఈఒఆర్‌డి శ్రీదేవి, ప్రభుత్వ శాఖల అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

కాల్వపై మోటార్ల వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు

నీళ్లు లేక ఎండుతున్న నారుమళ్లు

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలో కొమ్మమూరు కాలువ పరిధిలో కుంకలమర్రు, కారంచేడు, స్వర్ణ ప్రాంతాల్లో 25వేల ఎకరాలకుపైగా వరి నారు పోసుకొని ఎదపెట్టిన రైతులు ఆందోళనలో ఉన్నారు. గత 10రోజులుగా కొమ్మమూరు కాల్వలో నీటి కోసం మోటార్లు పెట్టి సాగునీరు పెట్టుకుంటున్నారు. వరదలకు ముందు నారు పోసుకొని పెట్టుకున్న రైతులు వరదలకు నారు కుళ్ళిపోయి మళ్లీ రెండోసారి నారుపోసుకున్నారు. పొలాలకు ఎద పెట్టుకునే పరిస్థితి వచ్చేలోగా కాలువలో నీటిమట్టం తగ్గిపోయింది. దీంతో గత 10రోజుల నుంచి మోటార్లు పెట్టి నీటిని ఎత్తిపోసుకునే పరిస్థితి ఏర్పడింది. తూర్పు పొలాలకు సాగునీరు అందక వరి నార్లు, ఎదబెట్టిన పొలాలు సైతం ఎండిపోతున్నాయి. అక్కడక్కడ పొలాలు బీటలు వారి పోయాయి. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది మాదిరిగానే ఇప్పుడు కూడా నష్టపోయే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొమ్మమూరు కాలువకు బాపట్ల పరిధిలో పడిన గండ్లను వెంటనే మరమ్మతులు చేసి చివర భూములకు నీరు అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. నీటి కోసం రాత్రి పూట మోటార్ల వద్ద షెడ్లు వేసుకొని, పరదాలు కింద కాపలా కూర్చోవాల్సిన పరిస్థితి వచ్చినట్లు రైతులు చెబుతున్నారు.

బాధితులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని వరద ముంపు గ్రామమైన చిలుమూరు లంక గ్రామంలో తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాస్తి సరళ 300 దుప్పట్లను బుధవారం గ్రామస్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, సర్పంచ్ నరేష్ పాల్గొన్నారు.

ప్రజల గోడు పట్టని మాజీ మంత్రి

ప్రజాశక్తి - వేమూరు

వరద ప్రభావంతో అల్లాడిపోతున్న లంక గ్రామాల ప్రజల గోడు మాజీ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని జనసేన జిల్లా కార్యదర్శి సోమరౌతు అనూరాధ ఆరోపించారు. మండలంంలోని కుచ్చెర్లపాడులో ఆమె విలేకరులతో బుధవారం మాట్లాడారు. 2009నుండి ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటున్న నాగార్జున పశ్చిమ డెల్టా వాసులకు అత్యంత సన్నిహితంగా ఉండేవారని, అటువంటి ఆయన వేమూరు నుండి మూడుసార్లు ఎంఎల్‌ఎ అభ్యర్థిగా పోటీ చేశారని, మంత్రిగా చేసిన ఆయన వరదల సమయంలో ఒక్కరోజు వచ్చి, ఆ ప్రాంత ప్రజలకు కనిపించి వెళ్ళటం సమంజసమేనాని ప్రశ్నించారు.

విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

విశ్వకర్మ స్వయంభు ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డారని ఎంపీపీ డివి లలిత కుమారి, జడ్పిటిసి టి ఉదయ భాస్కరి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విశ్వకర్మ చిత్రపటానికి బుధవారం పూలమాల వేశారు. కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు 50ఏళ్ల క్రితం కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పటికీ కార్పెంటర్లకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ గుమ్మా చంద్రశేఖర్, ఎఒ సిహెచ్ జలజ, పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు, పిఆర్ ఎఈ సేతు రామచంద్రరావు, నాయకులు బాలాజీ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన మాజీ మంత్రి సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఎస్పీతో సురేష్

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ను బుధ వారం మాజీ మంత్రి, కొండేపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని కలిసి కొండేపి నియోజకవర్గానికి సంబంధించి పొన్నలూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల కు, పోలీసులకు మధ్య జరిగిన విషయాన్ని చర్చించారు. దీని పై పూర్తిస్థాయిలో విచారణ చేస్తానని ఎస్పి తెలిపారు.

నిధులు మంజూరైన వెంటనే పనులు

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రజాశక్తి కథనానికి స్పందన

మార్కాపురం చెరువు కట్ట రహదారి దుస్థితిపై 'ఈ రోడ్డు బాగుపడేదెన్నడు...?' శీర్షికన ప్రజాశక్తిలో మంగళవారం కథనం వెలు వడింది. ఈ మేరకు ఆర్అండ్‌బి అధికారులు స్పందించారు. ఎన్‌డిబి ప్రాజెక్టు నిధుల ద్వారా పనులను దక్కించుకున్న జెఎంసి కన్‌స్ట్రక్షన్ ఇక్కడ పనులను ప్రారంభించలేదు. తాత్కాలిక మరమ్మతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన లు పంపామని, నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామని ఆ శాఖ అధికారులు తెలిపారు.

చీరాలలో ఐటీ హబ్ ఏర్పాటుచేయాలి: తెన్నేటి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

లోకేష్‌తో తెన్నేటి

బాపట్ల పార్లమెంట్ పరిధిలోని ముఖ్య పట్టణం అయిన చీరాలలో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలని తద్వారా అక్కడ ఉన్న యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తాయని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఐటీ, మానవవనరుల అభివద్ధి శాఖ మంత్రి నారా లోకేష్‌ని బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిసి వినతిపత్రం అందజేశారు.

డీడీ అందజేస్తున్న మోహన్‌దాస్

సిఎంకు డీడీ అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు బార్ అసోసియేషన్ తరపున సేకరించిన విరాళాలు రూ.3.40 లక్షలను డీడీ రూపంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రెసిడెంట్ ఎన్.మోహన్‌దాస్, జనరల్ సెక్రటరీ ఏల్చూరి సురేంద్రబాబు, ట్రెజరర్ లక్ష్మీనారాయణ అందజేశారు.

భూసేకరణ ప్రక్రియ వేగవంతానికి కృషి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బళ్ళారి-కడప-విజయవాడ జాతీయ రహదారి నిర్మాణ పనులలో జిల్లాలో చేపట్టిన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధ వారం కలెక్టర్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో సమావేశమై బళ్ళారి-కడప-విజయవాడ జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా జిల్లాలో చేపట్టిన భూసేకరణ ప్రక్రియ పురోగతి పై సమీక్షించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

'22-ఎ' నుంచి తొలగించిన భూముల వివరాలపై

నివేదికలు సిద్ధం చేయాలి..

తహశీల్దార్లకు కలెక్టర్ వెంకటమురళి ఆదేశం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నిషేధిత భూముల జాబితా (22-ఎ) నుంచి తొలగించిన భూముల వివరాలపై తహశీల్దార్లు నివేదిక ఇవ్వాలని కలెక్టర్ జె.వెంకటమురళి కోరారు. ఆర్డీవోలు, తహశీల్దార్లతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. భూములపై సమగ్రంగా రూపొందించిన నివేదికను ఈ నెల 21లోగా కలెక్టరేట్‌కు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ అధికారులు బాధ్యతతో పనిచేయాలన్నారు. నివేదిక తయారీలో నిర్లిప్తంగా వ్యవహరిస్తే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. తప్పులు, పొరపాట్లు లేకుండా నిక్కచ్చిగా వివరాలు ఉండాలని స్పష్టం చేశారు. ఇందుకోసం మండల, గ్రామ స్థాయిలో కమిటీలు వేశామన్నారు. ఆర్డీవో, తహశీల్దార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, మండల సర్వేయర్ కలిసి మండల స్థాయి కమిటీలో ఉంటారని చెప్పారు. తహశీల్దార్, సర్వేయర్, విఆర్ఓలు గ్రామస్థాయి కమిటీలో సభ్యులుగా ఉంటారన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల క్రయవిక్రయాలు క్రమపద్ధతిలో జరిగాయా.? చట్టం ఉల్లంఘన జరిగిందా.? అనే అంశాలను స్పష్టంగా నివేదించాలన్నారు. అసైన్డ్ భూముల్లో గత 20 ఏళ్లుగా ఉన్న వ్యక్తులు మాత్రమే ఆ భూముని అనుభవిస్తుంటే ఆ భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియను తహసిల్దార్లు పరిశీలించి నివేదించాలన్నారు.

భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో చట్టాలను ఉల్లంఘించిన వాటిని తహసిల్దార్లు ధ్రువీకరించి నివేదిక పంపాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, కె ఆర్ ఆర్ సి ఉప కలెక్టర్ లక్ష్మీకుమారి, ఆర్ డి ఓ లు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర కమిటీ వినతి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

డిప్యూటీ కమిషనర్‌కు అర్జీ అందజేస్తున్న నాయకులు

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పథకాలను, క్లయిమ్స్‌ను పునరుద్ధరించాలని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర కమిటీ నాయకులు లేబర్ డిపార్ట్‌మెంట్ డిప్యూటి కమిషనర్ పవన్‌కుమార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కార్యదర్శి టి హహేష్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఎస్‌డి హుస్సేన్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు నుంచి ఏళ్ల తరబడి క్లయిమ్స్ పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అవి వెంటనే విడుదల చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు ఇసుక అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు జి రమేష్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి సుబ్బారావు, పి రంగయ్య, ఎస్‌కె సుభాని పాల్గొన్నారు.

మార్కాపురం ఏబిసిడబ్ల్యుఒపై విచారణ జరిపించండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్ - కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కలెక్టర్‌కు సమస్యను విన్నవిస్తున్న వినోద్

మార్కాపురం బిసి హాస్టళ్ల సహాయ సంక్షేమ అధికారి షేక్ జబ్బార్‌పై సమగ్ర విచారణకు కమిటీ వేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ డిమాండ్ చేశారు. ఈ విషయమై బుధవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ వినోద్ మాట్లాడుతూ గత 2 సంవత్సరాల కాలంలో ముఖ్యంగా ఈ నెల రోజుల కాలంలో షేక్ జబ్బార్ ప్రవర్తనతో హాస్టల్ విద్యార్థులు, వర్కర్లు సమస్యలు ఎదుర్కొన్నారని, వీటిపై కొన్నిసార్లు స్పందన కార్యక్రమంలో అర్జీలు ఇచ్చామన్నారు. ఈ విషయమై జిల్లా అధికారికి వినతి పత్రాలు ఇచ్చామని, వీటికి స్పందించి మూడుసార్లు మెమోలు జారీ చేశారన్నారు. అయినా అధికారి ప్రవర్తన మారలేదన్నారు. పిల్లలకు బాగా అన్నం పెడితే మీకు బంగారు పతకం వస్తుందా అని వార్డెన్‌లను ఎగతాళి చేస్తారని పేర్కొన్నారు. పశ్చిమ ప్రకాశం పరిధిలోని బిసి హాస్టళ్ల పరిరక్షణ కోసం ఇన్ని బలహీనతలు కలిగిన ఎబిసిడబ్ల్యుఒపై పై చర్యలు తీసుకోవాలని, జిల్లా స్థాయి అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. అనంతరం కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను కలసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర కార్యదర్శి బండి వీరాస్వామి, విజయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

మలబార్‌లో డైమండ్స్ షో ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డైమండ్స్ షో ప్రదర్శనలో యువతులు

ఒంగోలు మలబార్ గోల్డ్, డైమండ్ షోరూమ్‌లో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శన బుధవారం ప్రారంభమైంది. డైమండ్స్ షోను బెతూన్ నర్సింగ్‌హోం వైద్యులు డాక్టర్ ఎన్.ఉదయిని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉదయిని మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో నగలు, వివాహ ఆభరణాలు ఆదరణ పెరుగుతుందన్నారు. వినియోగదారులకు అభిరుచులకు అనుగుణంగా మలబార్ గోల్డ్, డైమండ్స్ షోరూమ్‌లో అత్యాధునిక డిజైన్లతో వజ్రాల ఆభరణాలను అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మలబార్ గోల్డ్, డైమండ్స్ ఒంగోలు షోరూమ్ మేనేజర్ వెంకట్ మాట్లాడుతూ ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శన ఈనెల 22 వరకు కొనసాగుతుందని, ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మలబార్ గోల్డ్, డైమండ్స్ ఒంగోలు షోరూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

వరదతో నష్టపోయిన కుటుంబాలకు

20న పరిహారం పంపిణీ

జిల్లాకు రూ.7.09 కోట్లు నిధులు కావాలని కోరిన కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

భారీ వర్షాలు, వరద విపత్తుతో నష్టపోయిన కుటుంబాలకు ఈ నెల 20న నష్టపరిహారం పంపిణీకి సిద్ధంగా ఉండాలని ఏపీ విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆర్.పి.సిసోడియా ఆదేశించారు. విపత్తు నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర రాజధాని నుంచి బుధవారం ఆయన అత్యవసర సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లాలో జరిగిన నష్టంపై ఏపీ విపత్తు నిర్వహణ రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సిసోడియా జిల్లా కలెక్టర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నష్టం అంచనాలపై నివేదిక పంపాలని ఆదేశించారు. మత్స్యకారులు, చేనేతలు, వ్యవసాయ, ఉద్యానవన పంటలు తదితర అంశాలపై తదుపరి సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. తీర ప్రాంతమైన బాపట్ల జిల్లాలో 7,970 గహాలు జలదిగ్బంధంలో చిక్కుకొని దెబ్బతిన్నాయని కలెక్టర్ జె.వెంకటమురళి రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పరిహారం ప్రకటించిన మేరకు అత్యవసరంగా జిల్లాకు రూ.7.09 కోట్లు నిధులు కావాలని విన్నవించారు. పంట నష్టం వివరాలను లిఖితపూర్వకంగా నివేదిక పంపుతామని తెలిపారు. సమావేశంలో జిల్లా నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివద్ధే లక్ష్యం: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో 100 రోజుల లక్ష్యాన్ని చేరుకునేలా అధికారులు కషిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 100 రోజుల లక్ష్యాలు, వార్షిక ప్రణాళికపై జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు.జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి వంద రోజుల లక్ష్యాలను ప్రతిష్టాత్మకంగా భావిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. రక్తహీనత, పోషణ లోపం నివారణపై వైద్య అధికారులు దృష్టి పెట్టాలన్నారు. మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు ప్రభుత్వం మార్గదర్శకాలను అనుసరించి లక్ష్యాలను అధిగమించాలన్నారు. రైతు బజార్లు పున:ప్రారంభించడానికి మార్కెటింగ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, సిపిఓ శ్రీనివాసరావు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

చెక్కు అందజేస్తున్న దామచర్ల

విజయవాడ వరద భాదితులుకు ఒంగోలు నగరంలోని ప్రముఖుల నుండి సేకరించిన రూ.14,11,116ను ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఎమ్మెల్యే దామచర్ల బుధవారం అందజేశారు.

పవన్‌ను కలిసిన దామచర్ల

మంగళగిరిలోని సికె కన్వెన్షన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొన్నారు. సమావేశంలో ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ని కలిసి జిల్లా, నియోజకవర్గంలోని ప్రతిపాదనలు మరియు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు.

శ్రద్ధాంజలి

మంచి మనసు తో.. మహోన్నత వ్యక్తిత్వం తో.. కుటుంబ ఉన్నతికోసం అహర్నిశలు శ్రమించి.. ప్రేమ ఆప్యాయత అనురాగాలు పంచిఇచ్చిన నీవు, నేడు మానుండి దూరమై మనోవేదన మిగిల్చావు. నీవు పంచిన జ్ఞాపకాలను సదా స్మరించుకుంటూ.. అశ్రునయనాలతో అంజలి ఘటిస్తూ..

కీ.శే. నిడమానూరి అంజమ్మ
మరణం : 05-09-2024
రావినూతల, కొరిశపాడు (మం)

భర్త :
నిడమానూరి వెంకటేశ్వర్లు

కుమారులు -కోడళ్ళు :
నిడమానూరి సురేష్ బాబు -గీత
నిడమానూరి మల్లికార్జునరావు
అనిత

కూతురు -అల్లుడు :
చింతల చెరువు కామాక్షి - శ్రీధర్

మనుమడు, మనుమరాళ్లు
మరియు కుటుంబ సభ్యులు
రావినూతల గ్రామం,
కొరిశపాడు (మం), బాపట్ల జిల్లా

గమనిక : తేది 19-09-24 గురువారం ఉదయం 10.00 గం.లకు రావినూతల లోని మా స్వగృహం నందు పెద్దకర్మ జరుగునని తెలియజేయడమైనది.